నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 - పేజీలు 9








## జిల్లాలో 20 కేంద్రాల్లో


# నీట్ పరీక్షలు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో 20 కేంద్రాల్లో నీట్ పరీక్షలు నిర్వహించుటకు ఏర్పాట్లు చేసామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. మే 3న నిర్వహించే నీట్ పరీక్షకు జిల్లాలో గుంటూరు, తెనాలి, మంగళగిరి, అమరావతి లలో 20 కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. గురువారం న్యూ ఢిల్లీ నుండి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పరీక్ష నిర్వహణకు చేసిన ఏర్పాట్లపై సమీక్షించారు. 20 కేంద్రాల్లో 1650 మంది వరకు పరీక్షకు హాజరు అవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, నీట్ కన్వీనర్ లు పాల్గొన్నారు.

## శివాలయం అభివృద్ధికి

- నేడు రూ. 60 లక్షలతో ముఖద్వారం ఏర్పాటుకు శంకుస్థాపన
- ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్
- ఏర్పాట్లు పూర్తిచేసిన చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు

# తొలి అడుగు



శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో చేపట్టవలసిన అభివృద్ధి పనుల గురించి ఇటీవల స్థానిక శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తో ఆలయ పాలకమండలి చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో ఆలయ ఉప కమిషనర్ లీలా కుమార్ పాలకమండలి సభ్యులు సమావేశమై చేపట్టవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు.

**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అంతర్భాగమై గుంటూరు జిల్లా పెదకాకాని మండలం పెదకాకాని గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు శుక్రవారం తొలి అడుగు పడనుంది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోసూరి పూర్ణచంద్రరావు చైర్మన్ గా నూతనంగా ఏర్పాటైన ఆలయ పాలకమండలి తొలి అభివృద్ధి పనికి నాంది పలికింది. ప్రధానంగా ఆలయ ముఖద్వారా నిర్మాణాన్ని త్వరితగతిన ప్రారంభించాలని ఎమ్మెల్యే నరేంద్ర కుమార్


3 లో

# ఇఫ్తార్‌కు వేళాయె



- ఆకలి విలువ తెలుసేందుకే ఉపవాసం
- మన ఆకలి కన్నా ఎదుటి వ్యక్తి ఆకలి తీర్చాలనే ఆరాటాన్ని కల్పించేదే ఇఫ్తార్
- ఊపందుకున్న రాజకీయ ఇఫ్తార్ విందులు





**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులు తెల్లవారుజామున ఆహారం తీసుకోవడాన్ని' సహర్' అనీ, తరువాత ఆ రోజంతా ఉపవాసం ఉండి సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత దీక్ష విరమణలో తీసుకునే ఆహారాన్ని 'ఇఫ్తార్' అని అంటారు.

ఉపవాస దీక్ష ముగిసిన తర్వాత వ్యక్తిగత కుటుంబాలతో కాకుండా సామూహికంగా మసీదులలో, ప్రత్యేక ప్రాంతాల్లోనో ఇఫ్తార్‌లు నిర్వహిస్తారు. వీటివలన అంతర్గత ఐక్యత, మతసామరస్యతలు మెరుగు పడతాయి.

### ఆకలి విలువ తెలుసుకొనేందుకే ఉపవాసం

సూర్యోదయానికి ముందు భోజనం చేసి సూర్యాస్తమయం వరకు సుమారు 13 గంటల పాటు నిబద్ధత, భక్తి ప్రపత్తులతో ఉపవాసం ఉంటారు ముస్లిం సోదరులు. ఉపవాస దీక్షలో ఉన్నప్పుడు ఆకలి విలువేంటో తెలుస్తుంది. ఆకలి కి పేద ధనిక తేడా లేదు కాబట్టి, ఆ విలువ ఎలాంటిదో తెలిశాక చుట్టూ ఉన్న ప్రతీ మనిషితో కనెక్ట్ అయ్యేలా చేస్తుంది. మానవత్వం, సౌభ్రాతృత్వం వంటి భావనలను కలిగించడం, తప్పు అని అనిపించే ప్రతీదానికి దూరం జరిగేలా చేయటం ఉపవాసం లక్ష్యం. రంజాన్ ఉపవాసం (రోజా) ప్రధాన లక్ష్యం అల్లాహ్ పట్ల భయభక్తులు (తఖ్వా) పెంపొందించుకోవడం, ఆత్మ నిగ్రహాన్ని సాధించడం. ఇది ఆధ్యాత్మిక

3 లో



## వెళ్లిపోమంటున్న కలెక్టర్ వెళ్లనంటున్న

# గుంటూరు వెస్ట్ తహశీల్దార్

- ఇన్చార్జి బాధ్యతలు తీసుకునేందుకు వెనకాడుగుతున్న గుంటూరు ఈస్ట్ తహశీల్దార్
- ట్రాన్స్ ఫర్ ఆర్డర్ ను పక్కన పడేసిన తహశీల్దార్
- కలెక్టర్ ఆర్డర్ అంటే లెక్క లేదా..?
- ఎవరి ఎండ చూసుకొని కలెక్టర్ ఆదేశాలను తొక్కి పెడుతున్నారు..
- అవినీతి ఆరోపణలలో కూరుకుపోయిన తూర్పు మండలం
- గుంటూరు పశ్చిమ మండలంలో ఏం జరుగుతోంది..?




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ మండలం తహశీల్దార్ పనితీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. జిల్లా పాలనాధికారిగా, మేజిస్ట్రేట్ హోదాలో గుంటూరు పశ్చిమ మండల తహసిల్దార్ ను బదిలీ చేసి రోజులు గడుస్తున్నప్పటికీ సదురు తహశీల్దార్ బదిలీ చేసిన ప్రాంతానికి వెళ్లడానికి విముఖత వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది.

కలెక్టర్ ఆదేశాలలో బదిలీ ఉత్తర్వులు ఉన్నప్పటికీ సదురు తహశీల్దార్ ఆ ఉత్తర్వులను బుట్ట దాఖలు చేసినట్లుగా తెలుస్తోంది. తాను ఇక్కడే పని చేస్తానని. తనకు రాష్ట్ర మంత్రి లోకేష్ బాబు అండ ఉందని సన్నిహితుల వద్ద చెప్పుకున్నట్లుగా వినికిడి. గత వారం రోజులుగా కలెక్టర్ ఆదేశాలను పక్కన పెట్టి గుంటూరులోని విధులు నిర్వహిస్తున్నట్లుగా తెలుస్తోంది. గత ఆదివారం సీఎం పర్యటనలో కూడా ఆయన కీలక బాధ్యతలు నిర్వహించినట్లుగా తెలిసింది. కలెక్టర్ ఆదేశాలను పాటించకపోతే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఉంటాయని సన్నిహితులు చెప్పినప్పటికీ స్నేహితులు

03

## తప్పులు లేని మ్యుటేషన్

# చేయడమే లక్ష్యం

- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

3 లో



# బ్రోమాడియోతోనే సామూహిక ఎలుకల నిర్మూలన జిల్లా వ్యవసాయ అధికారి ఎం జగ్గారావు



**నకరికల్లు మేజర్ న్యూస్ :** సత్తెనపల్లి నియోజకవర్గం నకరికల్లు మండల లోని రైతు సేవా కేంద్రలలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. మండల వ్యవసాయ అధికారి కె దేవదాస్ ఆధ్వర్యంలో దేచవరం రైతు సేవ కేంద్రం నందు బ్రోమాడియోలోనే విషపు ఎర మందును తయారు చేసి రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎలుకలు వరి పంటలో సుమారు 10 నుండి 40 % నష్టాన్ని కలుగ జేస్తాయని తెలియజేస్తు న్నాయి. జిల్లాలోని రబీ సీజన్ లో వరి సాగు చేస్తున్న 157 రైతు సేవా కేంద్రాలలో గురువారం సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టటం జరిగింది. వ్యవసాయ శాఖ తరపున 100% రాయితీ తో ఉచితంగా రైతులకు బ్రోమాడియోలోనే మందును 281 కేజీలు రైతు సేవా కేంద్రాలకు అందించడం జరిగింది. దేచ వరం గ్రామంలో తయారుచేసిన విషపు ఎర పొట్లాలను రైతులకు పంపిణీ చేసి పొలంలో ఎలుకల బొరియల లో వేయటం జరిగిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కె.దిలీప్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయ కులు పి.పవన్ కుమార్, ఎం.పవన్ కుమార్, గ్రామ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# రక్త దాతలు నిజమైన హీరోలు


**అత్యవసర పరిస్థితిలో 10వసారి రక్తదానం చేసిన వెలంపల్లి ప్రవీణ్ కుమార్**




**పొన్నూరు మేజర్ న్యూస్ :** మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అత్యవసర పరిస్థితులలో ముందుకు వచ్చి తన విలువయిన సమయాన్ని కేటాయిస్తున్న ప్రతి ఒక్కరికీ మా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పొన్నూరు లోని ప్రైవేట్ ఆస్పత్రిలో ఎమర్జెన్సీ గా దీం పాజిటివ్ బ్లడ్ కావాలి అని మా సంస్థకు చెప్పారు. చెప్పిన వెంటనే మన పొన్నూరు కి చెందిన వెలంపల్లి ప్రవీణ్ కుమార్ కి చెప్పగా వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంకుకి వెళ్లి బ్లడ్ డొనేట్ చెయ్యడం జరిగింది అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమా శంకర్ బ్లడ్ డొనేట్ చేసిన వెలంపల్లి ప్రవీణ్ కుమార్ అన్న మీ గొప్ప మనసుకు కృతజ్ఞతలు తెలిపారు. సేవ్ బ్లడ్ సేవ్ లైఫ్. బాడీలో బ్లడ్ ఉంటే ఆలోచించకు ఓ సారి దానం చేసి ప్రాణం పోసి చూడండి. నా దృష్టిలో మీ కంటే దమ్మున్న ధీరులు ఎవరూ లేరుచచ్చిపోయే శవాన్ని చూసి నువ్వు కార్చే కన్నీటి చుక్కలు మాకొద్దుఆపదలో ఉన్న వారి కోసం నీ రక్తం చిందించి వారి కుటుంబానికి వెలుగు అందించండి నా జీవితమంతా మీకు రుణపడి ఉంటాను రక్తం అందించి ప్రాణం పోస్తారో లేక పోయిన ప్రాణంకు కన్నీటిని అందిస్తారో ఓ సారి గట్టిగా ఆలోచిచండి రక్తదానం చేసి ఓ నిండు ప్రాణం బ్రతికిద్దాంఅడగగానే వచ్చి డొనేట్ చేసినందుకు వెలంపల్లి ప్రవీణ్ కుమార్ అన్న కి మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ టీంతరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అన్నదానం రక్తదానం చేయాలి. అనుకునే వాళ్ళ సంప్రదించండి : 8333089722.

# క్యాప్రీ మీ తోడుంటే ఆనందం మీతోనే

**– క్యాప్రీ గోల్డ్ లోన్ బ్రాంచ్ మేనేజర్ మధిర వేణుగోపాల్**



**గుంటూరు మేజర్ న్యూస్ :** క్యాప్రీ మీ తోడుంటే ఆనందం మీతోనే ఉంటుందని అమరావతి రోడ్ లోని నూతనంగా ఏర్పాటు చేసిన క్యాప్రీ గోల్డ్ లోన్ బిజినెస్ శాఖ బ్రాంచ్ మేనేజర్ మధిర వేణు గోపాల్ పేర్కొన్నారు. నమ్మకాలు తరుగుతున్న వేళ మీ ఇంట ఉన్న పసిడితో ఆనందాన్ని పొందవచ్చని, క్యాప్రిల్ మీ తోడుంటే ఆనందం నీతోనే ఉంటుందని ఆయన వెల్లడించారు. గురువారం అమరావతి రోడ్డు లోని ఓల్డ్ టీవీఎస్ షోరూం పక్కన ఏర్పాటు చేసిన కొత్త బ్రాంచ్ ను గురువారం ఆహుతలతో కలిసి ప్రారంభించారు. అతి తక్కువ తరుగు తీసి అధిక మొత్తంలో గ్రామ్ రేటు అందించే ఏకైక సంస్థ తమది ఒక్కటేనని స్పష్టం చేశారు. అరండల్ పేట క్యాప్రీ గోల్డ్ లోన్ మేనేజర్ ఈ రామకోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్ బి ఎఫ్ సి శాఖలలో అత్యుత్తమ సేవలను అందిస్తూ అతి తక్కువ వడ్డీరేట్లతో నానాటికి కాప్రి గోల్డ్ లోన్ సంస్థ ప్రజాదరణ పొందుతోందని చెప్పారు. ప్రత్యేకంగా రైతులకు, వ్యాపారులకు సరసమైన వడ్డీరేట్లతో ఎం బి ఎఫ్ సి శాఖలలో అత్యుత్తమ శాఖగా నిలిచి అత్యుత్తమ సేవలు అందిస్తోందని చెప్పడానికి గర్విస్తున్నామన్నారు. అమరావతి రోడ్డు లోని క్యాప్రి గోల్డ్ లోన్ బ్రాంచ్ రిస్క్ మేనేజర్ రవితేజ, క్యాప్రి గోల్డ్ లోన్ ఉద్యోగులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఆనందంగా భోజనం చేయాలి

- మిర్చి యార్డులో మౌళిక సదుపాయాలు పెంపునకు కృషి
- రైతులకు ఉచిత భోజనం పథకం ప్రారంభోత్సవంలో చైర్మన్ కుర్ర అప్పారావు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి వచ్చే ప్రతి రైతు ఆనందంగా ఇంటికి వెళ్లాలని వారి లోకల్ ఎండకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మిర్చి యార్డులో ఉచితంగానే భోజన సౌకర్యం కల్పిస్తోందని గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్ర అప్పారావు విలేకరులతో తెలిపారు. ఉచిత అన్నదానం పథకం ను గురువారం మిర్చి యార్డ్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా మిర్చి యార్డ్ చైర్మన్ కుర్ర అప్పారావు మాట్లాడుతూ ఉచిత అన్నదానం కార్యక్రమం తో పాటు యార్డులో మౌలిక సదుపాయాలు పంపు నాకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కొత్తగా ఏర్పడిన పాలకవర్గం మిర్చి యార్డు కార్యదర్శి, ఇతర అధికారులను సమన్వయం చేసుకుంటూ గణనీయమైన లాభాలతో పాటు అత్యుత్తమ స్థాయిలో రైతులకు సేవలు అందించే విధంగా ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మిర్చి యార్డ్ వైస్ చైర్మన్ బిట్రగుంట మల్లిక మాట్లాడుతూ మిర్చి యార్డులో వ్యాపార అభివృద్ధి చెందడానికి అవసరమైన ప్రణాళికను తమ కమిటీ తీసుకుంటుందని, చైర్మన్ మిర్చి యార్డు సెక్రెటరీ సహకారంతో అతి కొద్ది కాలంలోనే మంచి మార్పులను తీసుకొచ్చి కోటమే ప్రభుత్వం పరిపాలన మార్కు చూపిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, మిర్చి యార్డ్ సెక్రటరీ చంద్రిక, మిర్చి యార్డ్ డైరెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మిర్చి యారర్డు ఆదాయం పెంపుదలకు మా వంతు సహకరిస్తాం

- రైతులకు నాణ్యమైన ఆహారం అందించడం అభినందనీయం
- యార్డు చైర్మన్ ను కలిసిన మిర్చి వ్యాపారస్తులు..



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అదేం పెంపుదలకు మా వంతు సహకారం అందిస్తామని దిగుమతి వ్యాపారులు, కొందరు కోల్డ్ స్టోరేజ్ యజమానులు గురువారం మిర్చి యార్డ్ చైర్మన్ కుర్ర అప్పారావును కలిసి చెప్పారు. మిర్చి యార్డ్ చైర్మన్ గా కుర్ర అప్పారావు బాధ్యతలు తీసుకున్న వారం రోజుల వ్యవధిలోనే రైతులకు ఉచిత అన్నదానం కార్యక్రమం ప్రారంభించడం శుభపరిణామం అని ఈ సందర్భంగా వారి పేర్కొన్నారు. వ్యాపారాలలో చిన్న చిన్న పొరపాట్లు ఉన్నాయని, మౌళిక సదుపాయాలు కొరత ఉందని వాటిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. అతి తక్కువ ఖర్చుతోనే మునుపన్నడు లేని విధంగా ఉచిత అన్నదానం కోసం టెండర్లను పిలిచి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం పట్ల చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు. మిర్చి యార్డ్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని యాడ్ చేయమని కుర్ర మిర్చి యార్డులోని ట్రేడర్స్ పూలపకేలు దుశ్యాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ కుర్ర అప్పారావు మాట్లాడుతూ వ్యాపారుల సహకారం లేనిదే గుంటూరు మిర్చి యార్ల వ్యాపారం జరగదని, పాలకవర్గం తరపున అన్ని సహాయ సహకారాలు అందజేస్తానని, ఆదాయం పెంపుదలకు అందరం సమిష్టి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కొందరు వ్యాపారులు రైతులను ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలు తన దృష్టికి వచ్చాయని అటువంటి వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. వ్యాపారస్తు అసోసియేషన్ తరపున బాధిత రైతులకు న్యాయం చేయాలని కోరారు. అప్పటికి బాధిత రైతులకు న్యాయం జరగకపోతే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని వ్యాపారస్తులకు సున్నితంగా హెచ్చరికలు జారీ చేశారు. ఏ వ్యాపారస్తుడికైనా సమస్య వచ్చిన వెంటనే తనను నేరుగా సంప్రదించవచ్చు అని, వ్యాపారులకు, రైతులకు, అధికారులకు, కార్మికులకు అందరికీ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా చైర్మన్ కుర్ర అప్పారావు వ్యాపారులకు మాట ఇచ్చారు.

# దొంగతనం కేసుల్లో ఇద్దరు అరెస్ట్

- రూ.38 లక్షల బంగారు, వెండి ఆభరణాల రికవరీ



**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :** దుగ్గిరాల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు వేర్వేరు గృహాల్లో జరిగిన దొంగతనం కేసులను దుగ్గిరాల పోలీసులు సాంకేతిక ఆధారాలతో ఛేదించి, ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. మొత్తం రూ.37,85,955/- విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కేసుల వివరాలను వెల్లడించారు. దుగ్గిరాల గ్రామం, బ్రాహ్మణ బజార్ ప్రాంతానికి చెందిన ఫిర్యాదుదారుడు తన కుటుంబంతో తిరుపతి వెళ్లి, 20.09.2025 న తిరిగి వచ్చి చూడగా ఇంటి తలుపులు, బీరువా తలుపులు పగులగొట్టి బంగారు ఆభరణాలు దొంగిలించబడినట్లు గుర్తించారు. దీనిపై దుగ్గిరాల ఎస్సై వెంకట రవి కేసు నమోదు చేసి, నార్త్ డిఎస్పీ మురళీకృష్ణ పర్యవేక్షణలో, మంగళగిరి రూరల్ సీఐ బ్రహ్మం ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది. సీసీటీవీ ఫుటేజ్, వేలిముద్రలు, ఇతర సాంకేతిక ఆధారాల విశ్లేషణ ద్వారా చిప్పాడ కేదారేశ్వరరావు తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా నివాసి అనే పాత నేరస్తుడు ఈ దొంగతనానికి పాల్పడినట్లు నిర్ధారించారు. నిందితుడిని మంచికలపూడి అడ్డరోడ్డు వద్ద అరెస్ట్ చేశారు. ఈ కేసుతో పాటు మంగళగిరి రూరల్, అత్తిలి, హనుమాన్ జంక్షన్, కైకలూరు పోలీస్ స్టేషన్లలో నమోదైన మొత్తం 05 కేసులకు సంబంధించిన సొత్తు స్వాధీనం చేసుకున్నాం. నిందితుడు గతంలో 40కు పైగా దొంగతనం కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. వ్యసనాలకు బానిసై దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో



వెల్లడించాడు. రెండవ కేసు కు సంబంధించి..చింతలపూడి గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడు కుటుంబంతో బయటకు వెళ్లిన సమయంలో, గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి బీరువా తలుపులు తెరచి సుమారు రూ.20 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు దొంగిలించారు. 19.02.2026న ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, సీఐ బ్రహ్మం దర్యాప్తు చేపట్టారు. వేలిముద్రలు, ఫేస్ రికగ్నిషన్ సాంకేతికత, అనుమానితుల కదలికలపై నిఘా ఆధారంగా ఇమడాబత్తిని గోపి నెహ్రూ నగర్, గుంటూరు నివాసి నిందితుడిగా గుర్తించారు. నిందితుడిని మంగళగిరి పట్టణంలోని షరాఫ్ బజార్ ప్రాంతంలో అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. ఇతని నుంచి 136 గ్రాముల బంగారు ఆభరణాలు, 378 గ్రాముల వెండి ఆభరణాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇతను వృత్తిరీత్యా కార్పెంటర్. గతంలో కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదైంది. ఈ కేసులను సమర్థవంతంగా ఛేదించిన మంగళగిరి రూరల్ సీఐ బ్రహ్మం, దుగ్గిరాల ఎస్సై వెంకట రవి, వారి బృందాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. సమావేశంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెళ్లిపోమంటున్న కలెక్టర్ వెళ్లనంటున్న గుంటూరు వెస్ట్ తహసిల్దార్

మొదటి పేజీ తరువాయి

సన్నిహిత మాటలను కూడా పెడచెవిన పెట్టినట్లుగా వినికిడి. ట్రాన్స్ఫర్ ఆర్డర్ వచ్చినప్పటికీ సదరు అధికారికి కేటాయించిన ప్రత్తిపాడు మండలంలో బాధ్యతలు చేపట్టకుండా గుంటూరులోనే ఉండిపోయారని సదువు కార్యాలయం అధికారులే చెబుతున్నారు. సదరు అధికారి కార్యాలయానికి రాకుండానే పరోటా కాల్ తో పాటు అన్ని రకాల ఫైళ్లను పర్యవేక్షిస్తుండడం పట్ల కార్యాలయ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు.

### కలెక్టర్ ఆర్డర్ అంటే లెక్క లేదా..?

గుంటూరు జిల్లాలోని 18 మండలాలకు జిల్లా కలెక్టర్ పాలన అధికారిగా ఉన్నారు. జిల్లాలోని ఏ మారుమూల పల్లెలో ఏం జరిగినా, ముఖ్యంగా రెవిన్యూ విభాగాలలో కలెక్టర్ ఆదేశాలే ఫైనల్. జిల్లాలోని అన్ని కార్యాలయ అధికారులు జిల్లా కలెక్టర్ కు జవాబుదారీగా ఉంటారు. ఇదే విభాగాలలోని జిల్లా అధికారులు సైతం కలెక్టర్ కు విధేయులుగానే ఉంటారు. అటువంటిది జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న గుంటూరు పశ్చిమ మండలం తాసిల్దార్ ఆమె మాటలు ఖతర్ చేయకపోగా తాను పట్టిందే పట్టుగా అనుకున్నదే జరగాలని రాజకీయపరంగా ఒత్తిడిని పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

### గుంటూరు పశ్చిమ మండల తాసిల్దార్ సీటు భలే హాటు..

అత్యధిక రెవెన్యూ వచ్చే మండలాలుగా గుంటూరు తూర్పు పశ్చిమ మండలాలతో పాటు మంగళగిరి, తెనాలి మండలాలు అగ్రస్థానానికి పోటీ పడుతుంటాయి. గుంటూరు రాజధాని కావడంతో ఇక్కడి భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. భూ రికార్డులు మార్చే అక్రమాలకు, కబ్జాలకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు అక్రమ మైనింగ్ కు ఇక్కడ పెట్టింది పేరు. మంగళగిరి, తెనాలి మండలాలను పక్కన పెడితే గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లోని గుంటూరు పశ్చిమ మండలంలో భారీ ఎత్తున ముడుపులు అందుతాయని విమర్శలు ఉన్నాయి. గుంటూరు పశ్చిమ మండలంలో పనిచేసే రెవెన్యూ అధికారి సీటు కావాలంటే కనీసం 20 లక్షల నుండి అరకోటి వరకు డిమాండ్ పలికే అవకాశం ఉన్నట్లు వినికిడి. ఇటువంటి డిమాండ్ ఉన్న నేపథ్యంలో గుంటూరు పశ్చిమ మండలంలో పనిచేసేందుకు అధికారులు బారులు తీరుతూ ఉంటారు. గుంటూరు పశ్చిమ మండలంలో గుంటూరు పశ్చిమ మండలం చాలా విశాలమైనదిగా ఉంటుంది. గ్రావెల్ మైనింగ్, మెటల్ మైనింగ్, అక్రమ లేఅవుట్లకు ఓ అధికారి కొమ్ముకాస్తూ భారీ ఎత్తున దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శలు వచ్చిన నేపథ్యంలో గుంటూరు పశ్చిమ మండల తహసిల్దార్ ను మార్చాలని డిమాండ్ అధికార పార్టీతో పాటు ప్రజల నుండి పెద్ద ఎత్తున వచ్చినట్లుగా తెలుస్తోంది.

### కేంద్ర మంత్రి దృష్టిలో పడ్డ గుంటూరు పశ్చిమ తాసిల్దార్ వ్యవహారం...

జిల్లా ఎంపీగా ఉంటూనే కేంద్రమంత్రిగా ఉన్న కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ చక్రం తిప్పుతున్న పెమ్మసాని చంద్రశేఖర్ కార్యాలయానికి కూడా గుంటూరు పశ్చిమ మండలం తాసిల్దార్ కార్యాలయంలో జరిగే అవినీతి పై పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందినట్లుగా చెప్పుకుంటున్నారు. ఇంతటి అవినీతిని గతంలో తన ఎప్పుడు చూడలేదని, సదరు అధికారి సుప్రీంలా వ్యవహరిస్తున్నారనే సిరుల ఫిర్యాదు అందినట్లుగా తెలిసింది. గత మూడు నాలుగు నెలలుగా గుంటూరు పశ్చిమ మండలం తాసిల్దార్ వ్యవహారం అగ్గి మీద గుగ్గిలంలా చల్లరేగుతున్నప్పటికీ ఎవరు సరైన తీరులో వ్యవహరించకపోవడం విశేషం. మంత్రి కార్యాలయం నుండి కూడా వెళ్లిపోవాలని ఆదేశాలు ఉండడంతో మైనింగ్ మాఫియాకి కొమ్ముకాసిన నేపథ్యంలో ప్రత్తిపాడు తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లడానికి సుముఖత వ్యక్తం చేసినట్లుగా వినికిడి.

### ఇన్చార్జ్ తాసిల్దార్ ఏమంటున్నారంటే...

గుంటూరు పశ్చిమ మండలం తాసిల్దార్ ప్రత్తిపాడు మండలానికి బదిలీ కావడంతో 17/2/2026వ తేదీన గుంటూరు తూర్పు తాసిల్దార్ సుభాని కి ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించడం జరిగినది. ఇంచార్జ్ బాధ్యతలకు సంబంధించి ఆదేశాలు అందుకున్న సదువు తాసిల్దార్ గుంటూరు పశ్చిమ లో బాధ్యతలు చేపట్టేందుకు పశ్చిమ మండల తాసిల్దార్ అవకాశం ఇవ్వట్లేదని తెలిసింది. గత వారం రోజులుగా గుంటూరు పశ్చిమ మండలం తాసిల్దార్ కార్యాలయానికి రాకపోయినా, మండలంలోని సూపర్డెంట్ కు అదనపు బాధ్యతలు అప్పగించకపోయిన, గుంటూరు తూర్పు మండలం తాసిల్దార్ కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించిన త్రికోణ పద్ధతిలో గుంటూరు తూర్పు పశ్చిమ మండలం తో పాటు కలెక్టర్ కార్యాలయం మధ్య జరిగే ఈ బాధ్యతల మార్పిడి ప్రక్రియకు ఎలా తెర పడుతుందో వేచి చూడాల్సి ఉంది. పశ్చిమ మండలం తాసిల్దార్ బాధ్యతలు అప్పగిస్తే తాను తీసుకుంటానని, ఆయన ఉన్నంతవరకు నేను ఆ సీట్లో వెళ్ళేది లేదని గుంటూరు తూర్పు తాసిల్దార్ చెప్పడం విశేషం.

### అవినీతి ఆరోపణలలో కూరుకుపోయిన గుంటూరు పశ్చిమ మండలం...

గుంటూరు పశ్చిమ మండలంలో అత్యధిక మొత్తంలో ప్రభుత్వ భూములు ఉన్నాయి. ప్రైవేటు ప్రభుత్వ భూములలో విలువైన గ్రావెల్ తో పాటు మెటల్ క్వారీయింగ్ చేసుకునేందుకు నాణ్యమైన రాయి కూడా లేగమవుతుంది. అంతేకాక ఎక్కువ గ్రామాలతో విస్తీర్ణంలోనూ పెద్దదిగా ఉండటం, రాజధాని నగరం కావడంతో రియల్ ఎస్టేట్ మాఫియా తాసిల్దార్ కార్యాలయాన్ని కేంద్రంగా చేసుకొని భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని విమర్శ ఉంది. కనీసమైన అనుమతులు జారీ చేయకుండానే భారీ ఎత్తున గ్రావెల్, మెటల్ ఫారిన్ జరుగుతున్నప్పటికీ మైనింగ్ శాఖ అధికారుల ను సమన్వయం చేసుకొని అక్రమాలపై ఉక్కు పాదం మోపేందుకు కనీస చర్యలు తీసుకోవడం లేదని విమర్శ ఉంది. అక్రమ మైనింగ్ కోసం ప్రత్యేకంగా ప్రైవేటు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి ప్రభుత్వానికి సమాంతరంగా ప్రైవేటు వ్యవస్థను నడిపిస్తున్నప్పటికీ మండల మేజిస్ట్రేట్ హోదాలో ఉండి కళ్ళుండి చూడలేని కబోదిలాగా ఊరిస్తున్నారని ఆరోపణలకు అక్రమ మైనింగ్ ఊతం కల్పిస్తోంది.

### పశ్చిమ మండలంలో ఏం జరుగుతోంది..

అధికార, ప్రతిపక్ష నేతల మధ్య భారీ స్థాయిలో వివాదాలు చలరేగడంతోపాటు అరెస్టు కూడా జరిగాయి. లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తినప్పటికీ మండల మేజిస్ట్రేట్ హోదాలో ఏమి చేయలేకపోయారని విమర్శ ఉంది. ఏమైనాప్పటికీ, ఎలా ఉన్నప్పటికీ జిల్లా కలెక్టర్ ఆదేశాలను అమలు చేయకుండా, గుంటూరు పశ్చిమ మండలం తాసిల్దార్ బాధ్యతలు వేరే ఊరికి అప్పగించిన జాయిన్ అయ్యేందుకు అవకాశం కల్పించకుండా ఒంటెద్దు పోకడపోతున్న సదరు అధికారి పనితీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

# శివాలయం అభివృద్ధికి తొలి అడుగు



ఎంతో మహిమగల శ్రీ మల్లేశ్వర స్వామి శ్రీ భ్రమరాంబ అమ్మవారు భక్తులను అనుగ్రహిస్తూ వారి కోరికలు తీరుస్తూ నిత్యం భక్తుల పూజలు అందుకుంటున్నారని తర్వాత కాలంలో 100 సంవత్సరాల క్రితం కొల్లిపర వంశస్థులు తిరిగి ఆలయ పునః ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారని అప్పటినుండి ఆలయం అంచలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం డిప్యూటీ కమిషనర్ కేడర్ ఆలయంగా రూపాంతరం చెందిందని సంవత్సరానికి సుమారు10 కోట్ల ఆదాయం కలిగి సుమారు ఐదు ఎకరాలలో విస్తరించి ఉందని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి సేవ చేసుకొనే అవకాశం స్థానిక శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కల్పించారని ఆయన సారధ్యంలో కూటమి ప్రభుత్వ సహకారంతో ఆలయ అభివృద్ధికి మరిన్ని పనులు చేపడతామని తెలిపారు ప్రధానంగా ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించి సమగ్ర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు ఆలయ రెన్యూవేషన్ ప్రతిపాదన కూడా ఉందని తెలిపారు వేలాదిమంది భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు ఆలయానికి విచ్చేసిన ఏ ఒక్క భక్తుడికి అసౌకర్యం కలగకూడదని ప్రతి ఒక్కరికి స్వామివారి దివ్యదర్శనం అయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆ దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి





సూచించడంతో ఆలయ ముఖద్వారం నిర్మాణానికి ముందుకొచ్చిన దాతలు తాడేపల్లి మండలం కుంచనపల్లి గ్రామస్తులు తేనేటి వెంకటేశ్వర రెడ్డి ఆయన ధర్మపత్ని పేరమ్మ వారి కుమారులు మహేష్ రెడ్డి ఆయన ధర్మపత్ని రూప మరో కుమారుడు రాఘవరెడ్డి ఆయన ధర్మపత్ని ప్రశాంతిలతో సంప్రదింపులు జరిపి 60 లక్షలతో ముఖ ద్వార నిర్మాణానికి ఆలయ చైర్మన్ ఉప కమిషనర్ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మల్లేశ్వర స్వామి ఆలయ పాలకమండలి చైర్మన్ కోసూరు చంద్రరావు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల చేతుల మీదుగా పున ప్రతిష్ఠ గావించి



# ఇఫ్తార్‌కు వేళాయె

మొదటి పేజీ తరువాయి

శుద్ధికి, పేదవారి ఆకలిని అర్థం చేసుకోవడానికి, దైవానికి దగ్గరవడానికి, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అలవర్చుకోవడానికి పాటించే పవిత్రమైన విధి.

### ఎదుటివారి ఆకలి తీర్చటమే ఇఫ్తార్ అంతరార్థం

లేనివారికి మంచి భోజనం అందించాలని, ముఖ్యంగా పోషకాహారం అందించాలని ఇస్లాంలో చెప్పబడింది. దాదాపు అందరూ పాటిస్తూ – రకరకాల పండ్లు, వండిన పదార్థాలు, హెల్త్ డ్రింక్స్ అందించేవారు. చిత్రంగా పేదవాడు కూడా తన తాహతుకు తగ్గట్టు ఏదో ఒకటి అందజేయటానికి తాపత్రయపడతాడు .అందిస్తాడు కూడా.ఇఫ్తార్ సమయంలో ఇద్దరు వ్యక్తులు ఉండి, ఒక్క ఖర్జూరమే ఉన్నట్టు అయితే అది ఎదుటి వ్యక్తికి అందజేయాలని చెప్పబడింది. లేదా, రెండు భాగాలు చేసి ఒక భాగం ఇవ్వమని మత విలువలు నేర్పిస్తున్నాయి. సహపంక్తి లో ఉన్నప్పుడు మన తోటి వారికి ఏదైనా అందకపోతే మన దగ్గర ఉన్న దాన్ని పంచిపెట్టడం అంత తేలికైన విషయం ఏమీ కాదు.ఆశని చంపుకొని, కోరికని అణుచుకొని సహృదయంతో, ప్రేమతో ఎదుటివారి ఆకలి తీర్చటమే ఇఫ్తార్ అంతరార్థం. నైతిక విలువలు క్రమంగా దీన్ని జీవన విధానంగా మారుస్తాయి. అదే ఇస్లాం.అందుకే రంజాన్ – ప్రత్యేకం.

### ఊపందుకుంటున్న రాజకీయ ఇఫ్తార్‌లు

రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసేందుకు రాజకీయ పార్టీలు పోటాపోటీగా ప్రయత్నాలు చేస్తుంటాయి. అన్ని విందులు రాజకీయ కోణంలోనివే కాకపోయినా కొంతమంది బాధ్యతాయిత ప్రజాప్రతినిధులు అన్ని మతాల ఆచారాలను గౌరవిస్తూ, పరమత సహనాన్ని పెంపొందిస్తూ ఉంటారు. ఆత్మీయ ఇఫ్తార్ ను అందించి అభిమానాన్ని పంచుకుంటారు. ఎన్నికల సమయంలో జరిగే ఇఫ్తార్ విందులకు ఖచ్చితంగా రాజకీయ ప్రాధాన్యత ఉంటుందనటంలో ఎలాంటి సందేహము లేదు.

# తప్పులు లేని మ్యుటేషన్ చేయడమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** తప్పులు లేని మ్యుటేషన్ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. రెవెన్యూ అధికారుల సమావేశం గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మ్యుటేషన్ ఒకటికి రెండు సార్లు పరిశీలించి చేయాలని ఆదేశించారు. అదే సమయంలో నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మ్యుటేషన్ అనే అంశం రెవెన్యూ శాఖకు ప్రాథమిక విధి అన్నారు. ఎటువంటి తప్పులు దొర్లినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ జరుగుతోందని, ప్రజల్లో సానుకూల దృక్పథం రావాలని చెప్పారు. పట్టాదారు పాసు పుస్తకాలలో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలని అన్నారు. ప్రజల సానుకూల దృక్పథం కనీసం 80 శాతం వరకు పెరగాలని స్పష్టం చేశారు. ప్రజలతో అధికారులు, సిబ్బంది ప్రవర్తించే తీరు కూడా ప్రభావితం చేస్తుందని గమనించాలని అన్నారు. అధికారులు కష్టపడుతున్నారని, అదే సమయంలో సిబ్బంది ప్రవర్తన పట్ల పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. విధులు నిర్వహణ పట్ల అలసత్వం వద్దని స్పష్టం చేశారు. అలసత్వాన్ని గమనిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో రీ సర్వే సమయంలో చేపడుతున్న ప్రక్రియను డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. 9 (2) నోటీస్ జారీ చేయాలని, పిర్యాదులపై విధిగా స్పీకింగ్ ఆర్డర్ ఇవ్వాలని ఆదేశించారు. రీ సర్వే జరగని మండలాల నుండి రీ సర్వే జరుగుతున్న మండలాలకు సర్వేయర్ లను డిప్యూటేషన్ వేయాలని సూచించారు. కోర్టు కేసులు ఉంటే తక్షణం స్పందించాలని, కేసు పూర్వాపరాలు పూర్తిగా అధ్యయనం చేయాలని, పూర్తి ఆధారాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలు నిర్దేశిత సమయంలోనే పరిష్కరించాలన్నారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ 8 వేల పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీకి చేయాల్సి ఉందన్నారు. పుస్తకాలు ముద్రణలో ఉన్నాయని, పంపిణీకి సిద్ధం చేయాలని అన్నారు. 35 గ్రామాల్లో నాలుగవ దశ రీ సర్వే జరుగుతోందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మీ కుమారి, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# పూడికతీత పనులు పరిశీలించిన ప్రజారోగ్యశాఖ అధికారి ఏసుబాబు



**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గంగనమ్మపేట, గోపాలరెడ్డి రోడ్, ప్రకాశం రోడ్, శివాలయం రోడ్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న కాలువ పూడికతీత పనులను మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు గురువారం పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కాలువలలో ఉన్న పూడికను పూర్తిగా తొలగించాలని, కాలువలలో చెత్త ఇతర వ్యర్థాలు వేయకుండా హోటల్స్, ఇతర దుకాణాల వారికి తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు. దుకాణం నుండి వచ్చే వ్యర్థాలను చెత్తను పురపాలక సంఘ వాహనాలకు ఇచ్చే విధంగా చూడాలని, రోడ్ల పైన కాలువలో వేసే వారికి జరిమానాలు విధించాలని సిబ్బందికి సూచించారు. కాలువల నుండి తొలగించిన పూడికను ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు తరలించాలని సిల్ట్ పోగులు తీసిన ప్రాంతాలలో బ్లీచింగ్ చల్లించాలని సూచించారు. రోడ్లపైన కాలువలోపైన నాపరాళ్ళు ఇతర ఆక్రమణలు చేసి కాలువలు శుభ్రం చేసేందుకు వీలు లేకుండా చేస్తున్నారని, కాలువలను శుభ్రం చేయించేందుకు పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. చెత్త సేకరణకు పురపాలక సంఘం వాహనాలను ఏర్పాటు చేసిందని దుకాణదారులు తప్పనిసరిగా తమ దుకాణాల నుండి వచ్చే చెత్తను పురపాలక సంఘం వాహనాల కు అందించాలని తెలియజేశారు. కాలువలను చెత్త ఇతర వ్యర్థాలు వేయడం వలన నీటిపారుదలకు ఆటంకం కలుగుతుందని, కొందరు మిగిలిపోయిన ఆహార పదార్థాలను కాలువలలో వేస్తున్నారని దాని ద్వారా దోమల ఉధృతి పెరిగే అవకాశం ఉందని, ఆ విధంగా చేసేవారికి జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. సానిటరీ ఇన్స్పెక్టర్ టీవీఎస్ ఎన్ ప్రసాద్, సానిటరీ సెక్రటరీలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడుకొండల్ని పరామర్శించిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు , యరపతినేని నిఖిల్



**గురజాల మేజర్ న్యూస్ :** గురజాల మండలం దైద అడ్డ రోడ్డు వద్ద బైక్ పై వెళ్తున్న తేలుకుట్ల గ్రామ తెలుగుదేశం పార్టీ బీసీ సీనియర్ నాయకులు బత్తుల ఏడుకొండలు పై వైసీపీ మూకలు దాడి చేయటంతో తీవ్ర గాయాలపాలై, గుంటూరు లోని సంజీవి హాస్పటల్ నందు చికిత్స పొందుతున్న బత్తుల ఏడుకొండలు ని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మరియు యువ నాయకులు యరపతినేని నిఖిల్ పరామర్శించి, కుటుంబసభ్యులతో మాట్లాడి, ఆర్థిక సాయం అందించి, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లని కోరారు. ప్రజలు మొన్నటి ఎన్నికల్లో వైసీపీ కి బుద్ధి చెప్పినా ఈ దాడుల సంస్కృతి మానుకోలేదని, ఈ దాడిని తీవ్రంగా పరిగణిస్తామని, దాడిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని యరపతినేని హెచ్చరించారు.

# ఆత్మకూరు స్మశాన వాటికలలో అభివృద్ధి పనులను ప్రారంభించిన నాయకులు

- కాపు, పద్మశాలి, రెడ్డి, గౌడ స్మశాన వాటికలలో సొంత నిధులతో అభివృద్ధి పనులు చేయించిన మంత్రి నారా లోకేష్
- మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఆత్మకూరు గ్రామ ప్రజలు






**మంగళగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్ర, ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో కాపు, పద్మశాలి, రెడ్డి, గౌడ స్మశాన వాటికలలో అత్యాధునికంగా అభివృద్ధి చేయించిన పనులను టీడీపీ నాయకులు గురువారం పున:ప్రారంభించారు. నాలుగు స్మశాన వాటికలలో శివుని విగ్రహం, షెల్టర్, స్మశానం లోపల వరకు సీసీ రోడ్డు, నీటి సదుపాయం, సేద తీరడానికి సిమెంట్ బల్లలు, లైటింగ్, గోడలకు రంగులు, ప్రహరీ గోడకు గేట్లు, మరుగుదొడ్లు, రెండు దహన వాటికలను అన్ని హంగులతో నిర్మించారు. గ్రామంలో కాపు, పద్మశాలి, రెడ్డి, గౌడ స్మశాన వాటికలను అభివృద్ధి చేయించినందుకు గ్రామ ప్రజలు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. చొరవ తీసుకొని సొంతనిధులు సమకూర్చిన మంత్రి నారా లోకేష్ ను ప్రతి ఒక్కరూ ప్రశంసించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య మాట్లాడుతూ వైకుంఠ ధామం ప్రతి మనిషి జీవితంలో గౌరవప్రదమైన చివరి మజిలీ. అలాంటి పవిత్ర స్థలంలో మౌలిక వసతుల కొరత ఉండకూడదన్న ఉద్దేశ్యంతో స్మశాన వాటికలలో అవసరమైన అన్ని వసతులు కల్పించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని సామాజికవర్గాల వారు గౌరవంగా అంతిమ సంస్కారాలు నిర్వహించుకోవాలన్న ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ స్మశాన వాటికలను అద్భుతంగా అభివృద్ధి చేయిస్తున్నారని చెప్పారు. గతంలో కంటే భిన్నంగా స్మశాన వాటికలను నిర్మించడం జరుగుతుందన్నారు. గతంలో ఎవరూ స్మశాన వాటికలను పట్టించుకోలేదన్నారు. మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న స్మశాన వాటికలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాటి వెంకట్రావు, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు కట్టా కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, మండల పార్టీ ఉపాధ్యక్షులు కొమ్మా సుకుమార్, ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ళ చిరంజీవి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ భావన రుషి, వేణుగోపాలస్వామి గుడి చైర్మన్ మోతుకూరి రవి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి జానమాణిక్యరావు, జనుకోటి శీను, సుబ్బారావు, స్వామావతి శివనాగేశ్వరరావు, తమ్మిశెట్టి అరుణ్ కుమార్, తాటి గణేష్, తాత కోటయ్య గౌడ్, పాకరాటి మల్లయ్య, ఎర్రమల లాజర్, యలమర్తి రామారావు, తాటిపాముల నాగరాజు, ఆదినారాయణ, మానవ్ సాంబయ్య, భాను కొండలు, తమ్మిశెట్టి రమణయ్య, ఉంటే రామచంద్రయ్య మానవ శీను తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టాన్ని నివారిద్దాం

## సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో ఏవో శ్రీధర్ రెడ్డి




**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :** రైతులు తమ పొలము గట్ల పక్కన ఉన్న ఎలుకల బొరియలను గమనించి ఆ బొరియల నందు విషపు యరను ఉంచినట్లయితే ఎలుకల ను సమర్థవంతంగా నివారించవచ్చని,మండలంలోని అన్ని గ్రామాల నందు సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మండల వ్యవసాయ అధికారి ఎస్ శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం చాగంటివారిపాలెం లోని వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామూహిక ఎలుకల నివారణ తో ఎలుకల ద్వారా జరిగే పంట నష్టాన్ని నివారించవచ్చని రైతులకు వివరించారు.ర బి సీజన్లో 1396 హెక్టారులలో వరి పంటను సాగు చేయటం జరిగినది.ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్ శేషుబాబు, చాగంటి వారి పాలెం రైతు సేవా కేంద్రం వి ఏ ఏ పావని, చాగంటి వారి పాలెం గ్రామ రైతులు పాల్గొన్నారు.

# దైవ సేవలో సుదీర్ఘంగా 30 సంవత్సరాలు




**గురజాల మేజర్ న్యూస్ :** గురజాల నగర పంచాయతీ పరిధిలోని +అజ కాలనీలో ఉన్నటువంటి హౌస్ ఆఫ్ ప్రేయర చర్చి విస్తీర్ణ ఆధారధన ,మరియు దైవ జనులు రాజారావు రోజా కుమారి 30 సంవత్సరాల దైవ సేవ ఆరాధన మొహం ఉత్సవం ఎంతో వైభవంగ నూతనముగా నిర్మించినటువంటి అదనపు చర్చి నందు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ హైదరాబాదుకు చెందినటువంటి దైవజనులుజూ, మూర్తి , ఖ సత్యం, మధుసూదన్ రావు , ఐజక్, తదితరులు పాల్గొని సుదీర్ఘంగా 30 సంవత్సరాలు దైవ సేవలో నిమగ్నమై ఆరాధనలు , దైవ సేవలు చేసినటువంటి జల్ది రాజారావు రోజా కుమారిని దుశ్యాలవాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో సంగం విశ్వాసులు సండే స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# డబ్బులు డిమాండ్ చేస్తే చర్యలు తప్పవు - త్రీటౌన్ సిఐ సాంబశివరావు

**తెనాలి, మేజర్ న్యూస్ :** దుకాణాల వద్ద, షాపుల ప్రారంభోత్సవాల సందర్భంగా, రోడ్ల పైన ప్రజల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని త్రీటౌన్ సీఐ సాంబశివరావు ట్రాన్స్ జెండర్ లను హెచ్చరించారు. స్థానిక 3 టౌన్ పోలీస్ స్టేషన్ లో గురువారం ట్రాన్స్ జెండర్ లకు ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుకాణాల వద్దకు వెళ్లి లక్షల్లో, వేలల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని పద్ధతి మార్చుకోకపోతే కేసులు నమోదు చేయడంతో పాటు జైలుకు పంపుతామని హెచ్చరించారు. గతంలో బోసురోడ్డు లోని ఒక పెద్ద వ్యాపార సంస్థ వద్ద కు పెద్ద సంఖ్యలో ట్రాన్స్ జెండర్లు నానా గొడవ చేసి వారి వద్ద నుండి ఒక లక్ష వెయ్యి రూపాయలు నగదు తీసుకున్నట్లు తమకు సమాచారం ఉందని, దానితోపాటు మరొక దుకాణం వద్ద రూ. 50 వేలు డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. తాజాగా ఒక దుకాణం వద్ద రూ. 5 వేలు డిమాండ్ చేసి తీసుకున్నట్లు సంబంధిత దుకాణ మేనేజర్ ఈ విషయంపై తమకు ఫిర్యాదు చేసినట్లు, అందుకు సంబంధించిన సీసీ ఫుటేజ్ కూడా ఉన్నట్లు చెప్పారు. ఇప్పటివరకు సుమారు 45 మంది ఉద్యోగులు డిఎస్పికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతంలో సమావేశం ఏర్పాటు చేసి ట్రాన్స్ జెండర్ లను హెచ్చరించినా పద్ధతి మార్చుకోవడం లేదని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి ప్రాంతంలో సీసీ కెమెరాలు ఉంటున్నాయని ఆయా ప్రాంతాల్లో ప్రవర్తించే తీరు రికార్డు చేయబడుతుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఎవరైనా ట్రాన్స్ జెండర్ ల ద్వారా సమస్యలు ఎదుర్కొంటే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.



# జనసేన నాయకుడు నాగ శ్రీనును పరామర్శించిన చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ జనసేన నియోజకవర్గం సమన్వయకర్త కొనిజేటి నాగ శ్రీను రాయల్ అనా ఆరోగ్యంతో ఆపరేషన్ చేయించుకుని గుంటూరు ఏటుకూరి రోడ్డులో గల తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు గురువారం నాగ శ్రీను రాయల్ ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చీఫ్ విప్,నక్కా ఆనందబాబు ఆరోగ్య పరిస్థితి పట్ల పరామర్శించడం జరిగింది.

## ఏడుకొండలపై జరిగిన హత్యాయత్నాన్ని ఖండిస్తూ బీసీ నాయకుల సమావేశం



**గురజాల మేజర్ న్యూస్:** గురజాల మండలం తేలుకుట్ల గ్రామానికి చెందిన లిబత్తుల ఏడుకొండలలి పై వైసిపి రౌడీ మూకలు హత్యా ప్రయత్నం దాడి పై ఈరోజు బీసీ నాయకుడు పై దాడిని ఖండిస్తూ గురజాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.కావున, బీసీ నాయకులు కార్యకర్తలు మీడియా సమావేశంలో బత్తుల ఏడుకొండలు పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు.

### చెత్తనే సంపదగా మార్చే అడుగు..

## ఆర్పీలకు కంపోస్ట్ కిట్లు

– తడి చెత్త వేరు చేస్తేనే పర్యావరణ రక్షణ

– కమిషనర్ ఆలీం బాషా




**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి–తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం భాగంగా హోమ్ కంపోస్ట్ కిట్లను ఆర్పీలకు పంపిణీ చేశారు.గురువారం మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆలీం భాష మహిళా సభ్యులకు కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా హోమ్ కంపోస్ట్ (ఎరువు) ఎలా తయారు చేసుకోవాలి, తడి చెత్తను ఎలా వినియోగించాలి, తయారైన ఎరువును మొక్కలకు వేయడం వల్ల కలిగే ప్రయోజనాలపై అధికారులు వివరణ ఇచ్చారు. సుమారు వందమంది ఆర్పీలు, సీఎంఎంలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటిలో తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాలని, తడి చెత్తను హోమ్ కంపోస్ట్ చేసి ఆదర్శంగా నిలవాలని కమిషనర్ ఆలీం భాష సూచించారు. హోమ్ కంపోస్ట్ ద్వారా లభించే సేంద్రీయ ఎరువును ఇంటి మొక్కలు, పంట పొలాలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. అలాగే, మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆత్మకూరు ప్రాంతంలో తడి చెత్తతో ఎరువు తయారీ ప్రక్రియ విజయవంతంగా కొనసాగుతోందని వెల్లడించారు. స్వచ్ఛతే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ పి శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### లాలుపురంలోని పాఠశాలలను సందర్శించిన డిఈఓ



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష గుంటూరు నగరపాలక సంస్థపరిధిలోని కె ఎస్ ఆర్ ఎమ్ టి మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, అదే ఆవరణలో గలమున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాల, గుంటూరు రూరల్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లాల్పురం, మండల ప్రాథమిక పాఠశాల లాల్పురం లను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయా పాఠశాలలోని చదువుతున్నవిద్యార్థుల సామర్థ్యాలను, పుస్తకాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశకుపునాది అయినటువంటి పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించాలని దాని ద్వారా ప్రభుత్వపరంగా ఉద్యోగాలు సంపాదించవచ్చని ఆ దశగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు మార్చి నెల నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు 10వ తరగతి పాఠాలు బోధించడం ప్రారంభించాలని అదేవిధంగా తరగతులకు తగ్గ సామర్థ్యాలు కలిగే విధంగా కృషి చేయాలని ఉపాధ్యా యులను కోరారు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అందరు విద్యార్థులు జి ఎఫ్ ఎల్ ఎన్ సామర్థ్యాలు కలిగి ఉండే విధంగా కృషి చేయాలని అన్నారు మధ్యాహ్నం విద్యార్థులకు అందించే డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజన నాణ్యత విషయంలో రాజీ పడవద్దు అని అన్నారు.

# రోడ్, డ్రైన్ ఆక్రమణలు, అనధికార బ్యానర్ల తొలగింపుపై స్పెషల్ డ్రైవ్

## నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు, ఇంటర్మీడియట్ పరీక్షల దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ప్రజా సౌకర్యార్థం ప్రధాన రోడ్లపై, డ్రైన్ ఆక్రమణల తొలగింపు చేపట్టామని, ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే తొలగింపులో జరిగే నష్టానికి వారే భాధ్యత వహించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. గురువారం కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులు నగరంలోని అమరావతి రోడ్, జిటి రోడ్ ల్లోని పలు ప్రాంతాల్లో 47 ఆక్రమణల తొలగించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ త్వరలో శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణ పనులు, ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యం, వివిధ ప్రజా సంఘాలు, ప్రజల నుమ్డియా అందిన ఫిర్యాదుల మేరకు ప్రధాన రోడ్లు, డ్రైన్ల మీద ఆక్రమణల తొలగింపు చేపట్టామనంరు. ట్రాఫిక్ సమస్యలు ఎదురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకో వాలని, తొలగించుకోని వాటిని నగరపాలక సంస్థ అక్రమ ఆక్రమణల నిర్మూలన దళం తొలగిస్తుందన్నారు. ఆక్రమణల తొలగింపు నిరంతర ప్రక్రియగా చేపట్టాలని, తొలగించిన వాటి వివరాలను రోజువారీ నివేదిక ఇవ్వాలని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టం చేశామన్నారు. ప్రజా సౌకర్యార్థం ఆక్రమణదారులు నగరపాలక సంస్థకు సహకరించి, ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కోరారు.నగరంలో విచ్చలవిడిగా డివైడర్లు, రోడ్లపై, విద్యుత్ స్థంబాలకు ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేస్తున్నారని, అటువంటి వారిపై అపరాధ రుసుంలు విధించనున్నా మన్నారు. అనధికారిక బ్యానర్లు ప్రింట్ చేసే ప్రింటింగ్ ప్రెస్ లపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం వారు నగరంలో అనధికారిక ఫ్లెక్సీలను తొలగించి, భాధ్యులను గుర్తించాలని ఆదేశించారు.



# ఒంగోలు జాతి పశుసంపదను కాపాడుకోవటం మనందరి బాధ్యత

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆనందబాబు



**తెనాలి, మేజర్ న్యూస్:** ఒంగోలు జాతి పశు సంపద అంతరించిపోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్క ఆనందబాబు పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ యార్డు ప్రాంగణంలో మార్చి 29వ తేదీ నుండి ఏప్రిల్ నాలుగో తేదీ వరకు తెనాలి వేమూరు నియోజకవర్గాల సంయుక్త ఆధ్వర్యంలో జరగనున్న ఆలపాటి శివరామకృష్ణయ్య మెమోరియల్ జాతీయ స్థాయి ఎడ్ల బల, పశు పాల ప్రదర్శన కార్యక్రమం ఏర్పాట్లకు గురువారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 29వ తేదీ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం నుండి ఏప్రిల్ 4 శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ జన్మదినోత్సవం వరకు ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ నుండి పెద్ద సంఖ్యలో ఎడ్లను ఈ బల ప్రదర్శనకు తీసుకొచ్చే అవకాశం ఉందని అన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువమంది వ్యవసాయం ఆధారంగా జీవిస్తుంటారని అందుకోసం పశుపోషకులను ప్రోత్సహించే విధంగా గత 15 సంవత్సరాలుగా శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో క్రమం తప్పకుండా ఈ పోటీ నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఒంగోలు జాతి పశువులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ పోటీలలో అందరూ పాల్గొనవచ్చని అన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో జరిగే పోటీలు రాజకీయాలకు అతీతంగా అందరూ ఆహ్వానితులేనని చెప్పారు. ఈ పోటీల నిర్వహణకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జొన్నాదుల మహేష్, నలుకుర్తి రమేష్, రమాదేవి, రమ్య, ఈదర పూర్ణచంద్ పలువురు టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# జిఎంసికి పన్ను బకాయిదారుల వివరాలతో బోర్డులు ఏర్పాటు

## – కమిషనర్ మయూర్ అశోక్

**గుంటూరు కలెక్టర్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ డిమాండ్ నోటీసులు అందించినప్పటికీ స్పందించని, ఖాళీ స్థల బకాయిదారులకు గురువారం నుండి చెల్లించాల్సిన బకాయి వివరాలతో కూడిన ప్రదర్శన బోర్డ్ లను ఆయా యజమానుల స్థలాల్లో ఏర్పాటు చేస్తున్నామని, అప్పటికీ స్పందించని యెడల ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ రెవెన్యూ వసూళ్ల చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ హెచ్చరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థకు దీర్ఘ కాలంగా రూ.80 కోట్లకు పైగా బకాయిల ఉన్నఖాళీ స్థల పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించామని, ఇప్పటికే రెవెన్యూ ఇన్స్పెక్టర్ల వారీగా అధిక మొత్తంలో బకాయిలున్న టాప్ 10 యజమానుల స్థలాల్లో బకాయిల పూర్తి వివరాలతో 100కు పైగా ప్రదర్శన బోర్డ్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రెవెన్యూ వసూళ్ల చట్ట ప్రకారం స్పందన లేని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే నగరపాలక సంస్థకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తి పన్ను రూ.132 కోట్ల బకాయిలున్నాయని, ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాల ప్రతినిదులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశామని, ప్రైవేట్ బకాయిదారులకు డిమాండ్ నోటీసులు, స్లిప్ లు పంపిణీ చేశామని తెలిపారు. నగరపాలక సంస్థకు ఆస్తి పన్ను చెల్లించని వారి ఆస్తుల గోడలపై బకాయిల వివరాలను ప్రకటిస్తామన్నారు. కనుక బకాయిదారులు ప్రతి ఒక్కరూ మార్చి నెలాఖరు వరకు వేచి చూడకుండా బకాయిలు చెల్లించాలన్నారు. అలాగే నీటి మీటర్ల డిమాండ్ కూడా ఆన్ లైన్ లో అప్ లోడ్ చేశామని, వారం రోజుల వ్యవధిలో చార్జీలు చెల్లించని యెడల కుళాయిల డిస్ కనెక్షన్ చేస్తామని హెచ్చరించారు. నగరంలో డిఅండ్ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజుల బకాయి ఉన్న వాణిజ్య సముదాయాల వారు ఈ నెలాఖరులోపు బకాయిలు చెల్లించాలని, లేకుంటే మార్చి 1వ తేదీ నుండి 25 శాతం అపరాధ రుసుం జమ అవుతుందని తెలిపారు. సెలవు రోజుల్లో కూడా పన్ను చెల్లించడానికి క్యాష్ కౌంటర్లు యధావిధిగా పని చేస్తాయని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## మెడికల్ ఎక్స్పోను సందర్శించిన కలెక్టర్

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన వైద్య విజ్ఞాన ప్రదర్శనను (మెడికల్ ఎక్స్పో) గురువారం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తనిఖీ చేశారు. ప్రదర్శన ఏర్పాటు పట్ల వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ను అభినందించారు. ఎంతో విజ్ఞానదయంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తిలకించదగినదని చెప్పారు. విద్యార్థులకు అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. వైద్య విద్య పట్ల ఆసక్తి కలిగిస్తుందని పేర్కొన్నారు. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సుందరాచారి వైద్య విజ్ఞాన ప్రదర్శన వివరాలు తెలిపారు. సాధారణ వ్యాధులు – రక్తపోటు, మధుమేహం, వడ దెబ్బ, ప్రమాదాలు, విష సర్పాలు కాటు నుండి అనాటమీ, ఫోరెన్సిక్, న్యూరాలజీ, కిడ్నీ, క్యాన్సర్, తదితర విభాగాలు, శరీర అవయవ నిర్మాణం, విద్యార్థులకు బోధన వంటి అంశాలను వివరించారు. వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ఈ ప్రదర్శన ఫిబ్రవరి 2వ తేదీ నుండి జరుగుతోంది. ఈ నెల 28న ముగియనుంది. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ఆచార్యులు, వైద్య విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రాజధాని అమరావతి అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు ఆరంభమయ్యాయి

- అభివృద్ధి ఆగాలి... నిధులు రాకూడదనే దురుద్దేశంతో ఆళ్ల రామకృష్ణారెడ్డి విషం కక్కారు
- మూడు రాజధానుల ఉద్యమం అట్టర్ ఫ్లాప్
- అమరావతి అనేది చరిత్ర
- ప్రముఖ న్యాయవాది, వైఎస్ఆర్సీపి నాయకులు పచ్చల శ్యాంబాబు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** రాజధాని అమరావతిని అడ్డుకునే కుట్రలు ఆరంభమయ్యాయని ప్రముఖ న్యాయవాది, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చల శ్యాంబాబు అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం మంగళగిరిలోని ప్రెస్ క్లబ్ లో గురువారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వైఎస్ఆర్ సీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కె) ఇటీవల ప్రెస్ మీట్ నిర్వహించి చేసిన వ్యాఖ్యలను శ్యాంబాబు తీవ్రంగా ఖండించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు మ్యాప్ లో మార్పులు, చేర్పులు చేశారంటూ ఆర్కే వ్యాఖ్యానించటం సరికాదని అన్నారు. రాజధాని అమరావతి అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అభివృద్ధి ఆగిపోవాలి నిధులు రాకూడదు అన్న కుట్రతో ఆళ్ల రామకృష్ణారెడ్డి అండ్ కో బ్యాచ్ పయనమైందని విమర్శించారు. లింగమనేని రమేష్ కు లబ్ధి చేకూరేలా ఇన్నర్ రింగ్ రోడ్డు ను ఆయన భూముల ప్రక్క నుండి వెళ్లేలా చంద్రబాబు డిజైన్ చేశారని ఆర్కే ఆరోపించారని శ్యాంబాబు అన్నారు. మరి అలాగైతే 2019 నుంచి 2024 వరకు జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నారు మీరు మంగళగిరి ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు పేదల భూముల్లో నుంచి వెళ్లేలా ఎందుకు ప్రయత్నించలేదు అన్న అంటూ ఎద్దేవా చేశారు. అభివృద్ధి జరుగుతున్న క్రమంలో రకరకాల ప్రాజెక్టులు వస్తుంటాయని తెలిపారు. లింగమనేని రమేష్ నుండి చంద్రబాబు కోట్ల రూపాయల భూముల్ని ఎకరం కేవలం ఎనిమిది లక్షలకు కొనుగోలు చేశారని ఆర్కే విమర్శించిన విషయాన్ని శ్యాంబాబు గుర్తు చేశారు. కంతేరు చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో మీకు దాదాపు 20 ఎకరాలు పొలం ఉంది. దానికి రేటు పెరుగుతుంది కదా. మరి మీరు ఐటీ కడుతున్నారా అంటూ ప్రశ్నించారు. గుడ్డ కాల్చి ఎదుటి వ్యక్తి మీద వేసే సమయంలో ఆలోచించుకొని మాట్లాడాల్సిన అవసరం ఉందని మంచో చెడు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ విధంగా ఆర్కె చంద్రబాబుపై కేసులు వేసి మీ దృష్టిని ఆకర్షించాలని తద్వారా అక్రమంగా సంపాదించిన సంపాదనతో ఎన్నికల్లో ఏదో ఒకచోట ఎమ్మెల్యే టికెట్ తీసుకుని ప్రజాక్షేత్రంలోకి రాకుండా పోటీ చేయాలని చూస్తున్నారు మీరు అప్రమత్తంగా ఉండండి జగనన్న అంటూ శ్యాం బాబు సూచించారు. గౌతమ బుద్ధుడు నడిచిన నేల అమరావతి ఇటువంటి ప్రాంతంలో రాజధాని రావడం ఈ ప్రాంత వాసిగా సంతోషిస్తూ, ఈ ప్రాంతం పై నేను అభిమానాన్ని చాటుకుంటున్నాను. అని అన్నారు. స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్రానికి తర్వాత కానీ ఒక రక్తపు బొట్టు చెందకుండా వేల ఎకరాలను రైతుల నుండి సమీకరించిన దాఖలాలు లేవు అని గుర్తు చేశారు. కానీ రాజధాని అమరావతి నిర్మాణానికి రైతుల్ని ఒప్పించి 33 వేల ఎకరాల పైచిలుకు భూముల్ని సమీకరించి ఆ భూములను కొంత రైతులకు పంచి మరి కొంత అభివృద్ధి చేయడానికి ఉపయోగిస్తున్నారు అని పేర్కొన్నారు. ఇది చరిత్ర అని ఈ విధమైన అభివృద్ధికి విజ్ఞతతో సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. 2022లో జగనన్న సీఎంగా ఉన్నప్పుడు సిఐడి అధికారులను మనం ప్రలోభ పెట్టాం అనేది నిజం అయితే నేడు జరిగింది కూడా నిజం అప్పుడు ప్రలోభ పెట్టలేదు అంటే నేడు జరగలేదని అర్థం అంటూ వ్యాఖ్యానించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు ను బూచిగా చూపి రాజధానిపై ఆర్కే విషం కక్కుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు.

## శాంతి భద్రతలు ఆరోజు జగనన్న చేతుల్లో...

ఆర్కే అన్న ఒకసారి గుర్తుకు తెచ్చుకో మన జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సైతం శాంతిభద్రతలు జగన్మోహన్ రెడ్డి చేతుల్లోనే ఉన్నాయని శ్యాంబాబు తెలిపారు. అప్పట్లో మేకతోటి సుచరిత, తావేటి వనితలకు మొక్కుబడిగా హోంమంత్రి పదవులను ఇచ్చినప్పటికీ మాట్లాడే కనీస స్వేచ్ఛ లేకుండా చేశారని విమర్శించారు. నేడు హోం మంత్రి అనితకు ఉన్న స్వేచ్ఛ ఆరోజు ఎక్కడ ఉంది ఒక హోంగార్డును కూడా బదిలీ చేయించుకోలేని పరిస్థితులను మర్చిపోతే ఎలా అని ప్రశ్నించారు. మనం ఎమ్మెల్యేలు ఎంపీలు కావచ్చు కానీ ఐపీఎస్ అధికారులం కాలేము కదా అని అన్నారు. కానీ ఒక ఐపీఎస్ అధికారి ఉద్యోగ విరమణ తర్వాత ప్రజా ప్రతినిధిగా పోటీ చేసి గెలిచే అవకాశం ఉంటుంది అని పేర్కొన్నారు. పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్లు మీరు ఎమ్మెల్యేగా ఉండి సొంత పార్టీ ప్రతిపక్ష పార్టీ నేతలపై తప్పుడు కేసులు పెట్టలేదా అటువంటి మీపై ఏ క్రిమినల్ కేసు పెట్టాలి అని ప్రశ్నించారు. డిజిపి కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న టిడిపి జాతీయ కార్యాలయం పై ఆనాడు దాడి జరిగితే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఎందుకు స్పందించలేదని శ్యాంబాబు అన్నారు.

## మూడు రాజధానుల ఉద్యమానికి రమ్మంటే ససేమిరా అన్నాను

గతంలో మాజీ ఎంపీ నందిగం సురేష్ 3 రాజధానుల ఉద్యమానికి మద్దతు తెలపాలని తనను ఆహ్వానిస్తే వచ్చే ప్రశక్తి లేదని తేల్చి చెప్పానని పచ్చల శ్యాంబాబు అన్నారు. మూడు రాజధానుల ఉద్యమం అట్టర్ ఫ్లాప్ అయిందని, అయితే అమరావతి ఉద్యమం విజయవంతం అయిందని తెలిపారు. కౌంటర్ ఉద్యమాలు సక్సెస్ అయిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. 33 వేల ఎకరాలు అమరావతి నిర్మాణానికి సరిపోదంటూ ఆనాడు అసెంబ్లీ సాక్షిగా జగన్మోహన్ రెడ్డి తెలిపారని తిరిగి ముఖ్యమంత్రి అయ్యాక మూడు రాజధానులు అంటూ ప్లేట్ మార్చేశారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి తీసుకునే నిర్ణయాల్లో తప్పు ఉన్నా దానిని ఖండిస్తానని తెలిపారు. రాజధాని అమరావతి అభివృద్ధి అద్భుతంగా జరుగుతోందని ఇందులో తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. తాను వైఎస్ఆర్సీపి లోనే ఉన్నానని అదే పార్టీలో కొనసాగుతానని పార్టీ మారబోనని స్పష్టం చేశారు.

# ఉచిత భగవద్గీత శిక్షణ తరగతులు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరంలో గ్రామ మాజీ సర్పంచ్, మందిరం ప్రతినిధి శ్రీమతి పాతూరి సుధారాణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత భగవద్గీత శిక్షణ తరగతులు పలువురు భక్తులను విశేషంగా ఆకట్టుకోవడంతోపాటు పలువురు భక్తులు శిక్షణ పొందుతున్నారు. మందిరంలో ప్రతి గురు, శనివారాలు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయి. భగవద్గీత కంఠస్థంలో గోల్డ్ మెడల్ సాధించిన శ్రీమతి అన్నే ధనలక్ష్మి శిక్షణా తరగతులలో శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా శిక్షణా తరగతుల నిర్వాహకురాలు పాతూరి సుధారాణి మాట్లాడారు. ప్రాచీనంగా ఐదు “గ” అక్షరాల మీద వచ్చే గంగ, గోవు, గురువు, గాయత్రి, గీత అనేవి స్మరించనంత మాత్రానే పాపాలు నశించి, పుణ్యం వస్తుందని మన ప్రాచీన గ్రంథాలు చెబుతున్నాయన్నారు. వాటిని ఆదర్శంగా తీసుకొని మందిరంలో బాబా వారు గురువుగా, మందిరం గోశాలలో గో సేవ, పూజారుల గాయత్రి పఠనం, గంగ మన దేహంలో పవిత్రం చేస్తుందని, వాటికి గీతను కూడా జోడించి ప్రదేశాన్ని మరింత పవిత్రం చేయాలని భగవద్గీత శిక్షణ తరగతులు ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. కొత్తగా ఆసక్తి గలవారు, ప్రాక్టీస్ చేయాలనుకునేవారు శిక్షణా తరగతులకు హాజరు కావచ్చన్నారు. భగవద్గీతతో పాటు శివానందలహరి, సౌందర్య లహరి, సంక్షిప్త రామాయణం లలో కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సుధారాణి విజ్ఞప్తి చేశారు.

## యుఎఫ్ఎస్ సర్వే వేగవంతం చేయాలి

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న యూనిఫైడ్ సర్వే మూడు రోజుల్లో పూర్తి చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సర్వే వేగిరివంతం చేయాలి అని డిప్యూటీ ఎంపీడీవో ఎస్ జి ఎస్ డబ్ల్యూ అధికారి ఆర్ అంబయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్లతో గురువారం సమావేశం జరిగింది. అలాగే పి 4 బంగారు కుటుంబాలు పరిశీలించాలని సూచించారు. సర్వే సమయంలో ప్రజలతో మంచిగా వ్యవహరించాలని కోరారు.



## మార్చురీలో గుర్తు తెలియని మృత దేహం



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్:** కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృత దేహం లభ్యమైనట్లు కొత్తపేట సీఐ ఎం వీరయ్య గురువారం ఒక ప్రకటన తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 26వ తేదీ ఉదయం ఊరు, పేరు చిరునామా తెలియని మగ (60) గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మెయిన్ గేటు వద్ద పడి ఉండటం గమనించిన హాస్పిటల్ సెక్యూరిటీ సిబ్బంది కొత్తపేట పోలీసులకు సమాచారం తెలియజేసినట్లు ఏ ఎస్ ఐ రెహమాన్ తెలిపారు. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సదరు వ్యక్తి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని ఆచూకీ కోసం చుట్టుపక్కల విచారించిన, ఆచూకీ లభించకపోవడంతో సదరు మృత దేహాన్ని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురిలో భద్రపరచినట్లు పోలీసులు తెలిపారు. మృతుని వివరాలు తెలిసిన వారు కొత్తపేట పోలీసులు సంప్రదించి మృతదేహాన్ని తీసుకు వెళ్ళవచ్చునని సిఐ ఎం వీరయ్య తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ ఎస్ హెచ్ ఓ నెంబర్ : 8688831320, 08632221815, 9849272293 ల కు సంప్రదించి మృత దేహంను తీసుకు వెళ్ళ వచ్చునన్నారు.

## ప్రజల చేతిలో ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్




**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రజల చేతిలో ప్రభుత్వం, వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజల్లో అవగాహన కల్పించుటకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద స్టాండిలను ఏర్పాటు చేశారు. ప్రజలందరికీ వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కలుగుటకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా యోచించి ఏర్పాటు చేశారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజలకు సేవలు అందించడానికి ఉపయోగించే డిజిటల్ గవర్నెన్స్ మోడల్ అన్నారు. ప్రజలు స్మార్ట్‌ఫోన్‌లో నేరుగా ప్రభుత్వ సేవలను పొందవచ్చిన్నారు. మన మిత్రగా నామకరణం చేసిన ఈ యాప్ ద్వారా జనన, మరణ, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, విద్యా సేవలు, పెన్షన్, నీటి కనెక్షన్, భూమి/ఆస్తి సేవలు, గ్రామ/పట్టణ సేవలు తదితర సేవలు ఫోన్ ద్వారా పొందవచ్చన్నారు. వాట్సప్ +91-95523-00009 నంబర్ ద్వారా సేవలు పొందవచ్చని చెప్పారు. ఆ నంబరుకు హాయ్ అని మెసేజ్ పంపించడం ద్వారా సేవలు పొందవచ్చని చెప్పారు. ప్రజలకు సులభ, వేగవంతమైన సేవలు అందుబాటులోకి తేవడం, ప్రభుత్వ కార్యాలయాలకు ప్రయాణం, సమయం, ఖర్చు తగ్గించడం, సర్టిఫికెట్లను డిజిటల్ గా అందించడం జరుగుతుందని చెప్పారు.

## టైలర్స్‌డే ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ



**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలోని ఈద్గా షాది మహల్ లో ఈనెల 28వ తేదీన అమరావతి టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి టైలర్స్ డే వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను గురువారం ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షులు షేక్ నాగుల మీరా ఆహ్వాన పత్రికల ఆవిష్కరించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ నాగుల మీరా, జంజనం వెంకట సాంబశివరావు(జేఎస్ఆర్) మాట్లాడారు. స్థానిక ఈద్గా షాదిఖానా లో జరిగే టైలర్స్ డే వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుంచి టైలర్స్ పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటి, విద్యాశాఖల మంత్రివర్యులు నారా లోకేష్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత, జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్ సవిత, రాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి హాజరవుతారన్నారు. రాష్ట్రంలో టైలర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి లోకేష్ దృష్టి కూడా తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు షేక్ రజాక్, నల్లమోలు సుబ్రమణ్యం, తిరువీధుల భావన్నారాయణ, తాడికొండ లక్ష్మణరావు, తిరువీధుల సాంబశివరావు, షేక్ హజరత్ అలీ, బండారు గిరిబాబు, షేక్ అలీ, పఠాన్ నాగుల్ ఖాన్, సయ్యద్ యూనుష్, వీ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### రూ. ఏడు లక్షల విలువైన సీఎం సహాయ నిధి ఎల్ ఓ సి అందజేత



**మంగళగిరి, మేజర్ న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి బాప్టిస్ట్ పేటకు చెందిన కట్టెపోగు అనిల్ కుమార్ కి మంత్రి నారా లోకేష్ గారి చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 7 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ) మంజూరు పత్రాన్ని గురువారం భాధితుని ఇంటికి వెళ్లి అందజేశారు.మంజూరు పత్రాన్ని అందజేసిన వారిలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ కమిటీ సభ్యులు కొదమల సురేష్, వార్డు ప్రధాన కార్యదర్శి బుల్లా పిచ్చియ్య, పట్టణ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి బుల్లా కోటి, నాయకులు బుల్లా రాము, రావూరి విజయానంద్, కట్టెపోగు దాను, కలకోటి సత్తయ్య,మిట్ట రాజేశ్వరి లు ఉన్నారు.

## ఏపీ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బుద్ధంటి



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షునిగా మంగళగిరి పట్టణానికి చెందిన బుద్ధంటి రవికిరణ్ ను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగ్గారపు శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంగళగిరిలోని తన కార్యాలయంలో గురువారం రవి కిరణ్ కు జగ్గారపు నియామక పత్రాన్ని అందజేశారు. రవికిరణ్ ప్రస్తుతం బీజేపీ మండల ఉపాధ్యక్షులు, శ్రీ మణిదీపం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు జగ్గారపు మాట్లాడారు. రాష్ట్రంలో పద్మశాలీల సమస్యలపై రవి కిరణ్ చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఏప్రిల్ 26న మంగళగిరిలో జరిగే రాష్ట్ర పద్మశాలియ మహాసభ(ఆత్మీయ సమ్మేళనము) విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. రవి కిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంఘం ను గ్రామస్థాయి వరకు బలోపేతం చేసి, సంఘం అభివృద్ధి కృషి చేస్తామన్నారు. పద్మశాలీల సమస్యలపై పోరాడి చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలియ సంఘం జిల్లా అధ్యక్షులు జంజన వెంకట సాంబశివరావు(జేఎస్ఆర్) పాల్గొన్నారు.

### లోక్ అదాలత్ పై న్యాయమూర్తి సమీక్ష



**తెనాలి, మేజర్ న్యూస్ :** మార్చి 14వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడిదగిన బ్యాంకు కేసులను పరిష్కరించుటకు సహాయ సహకారాలు అందించాలని తెనాలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ( జూనియర్ డివిజన్) ఏకా పవన్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కోర్టు హాలులో ఆయన బ్యాంకు అధికారులు, బ్యాంకు స్టాండింగ్ లాయర్స్ తో జాతీయ లోక్ అదాలత్ పై ఆయన సమావేశం నిర్వహించారు. రాజీపడదగ్గ కేసుల పరిష్కారానికి కక్షిదారులతో మాట్లాడాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకుని కేసుల నుండి విడుదల పొందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో బ్యాంకు అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐటిసి అధికారులు హోల్ సేల్ వ్యాపారులతో కుమ్మక్కయ్యారు

**-రిటైల్ వ్యాపారులపై దాడులు నిర్వహించటం సరికాదు.**

**-ఇండిపెండెంట్ కౌన్సిలర్ షేక్ షరీఫ్.**



**దాచేపల్లి, మేజర్ న్యూస్:** సిగిరెట్లు అధిక ధరలకు అమ్ముతున్నారనే నేనెంతో హోల్ సేల్ వ్యాపారులను వదిలేసి పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం లా రిటైల్ వ్యాపారులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడం తగదని పల్నాడు జిల్లా దాచేపల్లి నగర పంచాయతీ ఇండిపెండెంట్ కౌన్సిలర్ షేక్ షరీఫ్ ఐటిసి అధికారులను ప్రశ్నించారు.ఈ మేరకు దాచేపల్లి పట్టణంలోని నారాయణపురం పల్నాడు బలహీన వర్గాల సమాఖ్య కార్యాలయం లో మీడియాకు వివరాలు వెల్లడించారు. దాచేపల్లి నగర పంచాయతీ లో ఐటీసీ అధికారులు హోల్సేల్ వ్యాపారుల మీద కేసులు నమోదు చేయాల్సింది పోయి రిటైల్ వర్తకుల మీద కేసులు నమోదు చేస్తున్నారన్నారు.ఇది కచ్చితంగా ఐటీసీ అధికారులు హోల్ సేల్ వ్యాపారులతో లాలూచీపడి ప్రవర్తిస్తున్నారనేది స్పష్టం అవుతుందన్నారు.ఐటిసి అధికారుల తీరుపై రిటైల్ వ్యాపారులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. ఒక్క గోల్డ్ ఫ్లేక్ కింగ్ ప్యాకెట్ సిగిరెట్ ధర హోల్సేల్ వ్యాపారులు రిటైల్ వ్యాపారులకు 154 రూపాయలకు అమ్మాలని, గత మూడు నాలుగు నెలల నుండి ఒక్కో ప్యాకెట్ 205 రూపాయలకు దౌర్జన్యంగా అమ్ముతున్నారని షరీఫ్ ఆరోపించారు. రిటైల్ వ్యాపారులు కస్టమర్ కు 220 రూపాయలకు అమ్ముతున్నారన్నారు.ఈ లెక్క న వినియోగదారులు దగ్గర నుండి 56 రూపాయలు ఒక్కో ప్యాకెట్ కు వసూలు చేస్తున్నారని ఇది దుర్మార్గం అని షరీఫ్ ఆరోపించారు. ఐటీసీ అధికారులు హోల్ సేల్ వ్యాపారుల మీద దాడులు చేసి,కేసులు నమోదు చేయాలన్నారు .కొత్త ధరలు వచ్చేవరకు పాత ధరలనే కొనసాగించాలని, హోల్సేల్ వ్యాపారుల దగ్గర స్టాక్ ఎంత ఉంది అనేది, నమోదు చేసుకొని, ప్రజలకు తెలిసే విధంగా పేపర్ ప్రకటన చేసి ఐ టి సి అధికారుల ఫోన్ నెంబర్లు ఇవ్వాలని కోరారు.ప్రజలను ధూమపానం నుంచి దూరం చేసేందుకు ప్రభుత్వాలు పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై బడ్జెట్ లో భారీగా సుంకాలు విధించే బదులు పొగాకు ద్వారా తయారవుతున్న అన్ని వస్తువులను నిషేధిస్తే సిగిరెట్లు ప్రజలకు అందుబాటులో ఉండావన్నారు.

## 28న ఔటర్ రింగ్‌రోడ్డు ప్రభావిత రైతుల సదస్సు

**- రైతు,కౌలు వ్యవసాయ కార్మిక సంఘం నేతల పిలుపు**



**గుంటూరు మేజర్ న్యూస్ :** అమరావతి రాజధాని ఔటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదనతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం జరిగిందని,190 కిలోమీటర్ల పరిధిలో 121 గ్రామాలకు చెందిన 23 మండలాల్లో భూసేకరణ సిద్ధం చేసి ఇప్పటివరకు భూములు కోల్పోతున్న రైతులకు విధి, విధానాలు ఖరారు చేయలేదని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు , కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బొట్ల రామకృష్ణ లు ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. గురువారం బ్రాడీపేట లోని రైతు సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామంలో ఏ రైతులు భూమి ఎంత పోతుందో స్పష్టత లేకుండా ప్రభుత్వం రైతులు ను అయ్యో మయ్యోకి గురి చేస్తుందన్నారు. దీనివల్ల రైతులు అర్థం కాక అధికారులను వివరాలకు అడిగిన సమాధానం చెప్పట్లేదన్నారు. జిల్లాలో 11 మండలాలు చెందిన 40 గ్రామాల్లో సుమారు 6000 ఎకరాల సేకరణకు సిద్ధం చేస్తున్నట్లు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి కొన్ని గ్రామాల్లో సర్వేనెంబర్ మాత్రమే గ్రామపంచాయతీలో చెప్పారని, రైతులకి అది అర్థం కాక, ఏం చేయాలో తెలియక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా రన్నారు. బలవంతంగా భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తే రైతు సంఘాల ద్వారా ఆందోళనకు సిద్ధమవుతార న్నారు.ఈ నెల 28 తేదీన గుంటూరు లోని బ్రహ్మానంద రెడ్డి స్టేడియం ప్రక్కనగల సిఐటియు కార్యాలయంలో జరుగు సదస్సులో రాష్ట్ర నాయకులు పాల్గొంటారని పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ధరల పతనంతో టమాటా రైతులు కన్నీరు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** టమాటా రైతుల పరిస్థితి అధ్వానంగా మారింది నెల రోజుల క్రితం వరకు ఆశాజనకంగా ఉన్న ధరలు ఒక్కసారిగా రూ.5 లకు రూ.2 లకు పడిపోవడంతో టమాటా రైతులు కన్నీరు పెడుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు కనీసం కోత కూలీలు, రవాణా ఖర్చులు కూడా రావటం లేదని వాపోతున్నారు. మార్కెట్ లో టమాటా ధరలు కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. కిలో టమాటా కేవలం నాలుగు రూపాయలు నుంచి రూ. 4 నుంచి 5 రూపాయల వరకు మాత్రమే పలుకుతుంది. గత నెలలో రూ.30 నుంచి రూ.40లు వరకు పలికిన ధరలు ఇలా ఒక్కసారిగా పడిపోవడంతో రైతులు ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఇంకా కొందరు రైతులు గిట్టుబాటు ధరలు లేక పంటలను మార్కెట్కు తీసుకురాకుండా పొలాల్లోనే వదిలేస్తుండగా కొందరు పశువులకు పోస్తున్నారు. మరి కొందరు రోడ్లపైనే పారబోసి తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి ఆర్డర్లు తగ్గటం, స్థానికంగా దిగుబడి పెరగటం ఈ ధరల పతనానికి ప్రధాన కారణమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అదేవిధంగా రైతు బజార్లలో రూ. 10లు చొప్పున క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. ఓవైపు రైతు దగ్గర కేవలం రూ. 5లకే కొనుగోలు చేస్తున్నా వ్యాపారులు, బహిరంగ మార్కెట్ లో మాత్రం సామాన్య వినియోగదారుడికి రూ. 10 నుండి రూ. 20లు వరకు విక్రయిస్తున్నారు. రైతుకు లాభం లేక, అటు వినియోగదారుడు కి తక్కువ ధరకే దొరకకా.. మధ్యలో దళారులు మాత్రమే లాభపడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. టమాటా రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి.. పంటకు పెట్టుబడి లక్షల్లో పెట్టి అమ్మాయిని.. ఇప్పుడు వందల్లో కూడా రాబడి రావట్లేదని టమాటా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వశీ తక్షణమే స్పందించి రైతు బజార్ల ద్వారా నేరుగా కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. గిట్టుబాటు ధర కల్పించి తమను తక్షణమే ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కుమ్మర శాలివాహన సంక్షేమసంఘం రాష్ట్ర కమిటీ సర్వసభ్య సమావేశం విజయవంతం చేయ్యండి

**- జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు నడికుడి వెంకటేశ్వరరావు**

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలో పల్నాడు జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు నడికుడి వెంకటేశ్వరరావు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొరెళ్ల బసవేశ్వరరావు, ప్రధానకార్యదర్శి బెజవాడ ఆదిశేషయ్య ఆదేశాల మేరకు 2026 మార్చి 1వ తేదీ ఉదయం పది గంటలకు గుంటూరు పట్టణంలో ఎ.న్ కోటేశ్వరరావు కళ్యాణ మండపం 1/6 అరండల్ పేట,సాలిపేట ఒకటవ వీధి లో కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటి సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని.ఈ సమావేశానికి పల్నాడు జిల్లాలోని రాష్ట్ర కమిటీ,జిల్లా కమిటి సభ్యులు,నియోజకవర్గ సభ్యులు,మహిళలు తప్పని సరిగా పాల్గొనాలని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# యాలి వాహనంపై నరసింహుడు



**మంగళగిరి,మేజర్ న్యూస్:** మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన గురువారం స్వామివారు యాలివాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత అర్చక స్వాములు స్వామివారి ఉత్సవ మూర్తులను వాహనంపై అధిష్టింప చేసి రంగు రంగు పూలమాలు, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. ఆ విద్యుత్ కాంతుల మధ్య పెండ్లి కుమారుడైన నరసింహుడు దేదీప్యమనంగా వెలుగొందుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవస్థానం ప్రధాన అర్చకులు మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు, అర్చక బృందం పూజలు నిర్వహించారు. ఉత్సవ విశిష్టతను శ్రీనివాస దీక్షితులు వివరించారు. వ్యాళీ వాహనమునే యాలి వాహనం అంటారన్నారు. క్రూరమైన ఏనుగు మావట్టిని హింసించడానికి సిద్ధపడితే దాన్ని హింసించడానికి పులి సిద్ధపడిందన్నారు. హింసించే స్వభావం గల



క్రూరులను శిక్షించి, సాధువులను రక్షించగలనని తెలియజేయడానికే యాలి వాహనోత్సవం జరుగుతుందన్నారు. యాలివాహన రూఢూడైన స్వామిని దర్శిస్తే దుర్మార్గుల వలన భయం నశిస్తుందన్నారు. గ్రామోత్సవం తోలుత దేవస్థానం నాలుగు మాడవీధులలో నిర్వహించి, అనంతరం మెయిన్ బజార్ మీదుగా మిద్దె సెంటర్ కు సాగింది. విచిత్ర వేషధారణలు, బాణాసంచా పేలుళ్ల, మేళతాళాలు, కనక తప్పట్లు మధ్య ఉత్సవం నిర్వహించారు. ఆయా సెంటర్లలో భక్తులు పెద్ద సంఖ్యల హాజరై స్వామివార్లను దర్శించుకుని, టెంకాయలు కొట్టి, కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఉత్సవానికి మంగళగిరికి చెందిన స్వర్గీయ మురికిపూడి మాధవరావు ధర్మపత్ని పుష్పవేణి కైంకర్యపరులుగా వ్యవహరించారు. దేవస్థాన సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వాహణాధికారి కోగంటి సునీల్ కుమార్, ధర్మకర్తల మండలి పర్యవేక్షించారు.

## రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే డా.చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోఫ్ట్‌వేర్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డా??చడలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గ్రంథాలయాల ఆధునికీకరణకు మరియు డిజిటల్ సేవల విస్తరణకు ఒక ముఖ్యమైన అడుగుగా ఆయన అభివర్ణించారు.ఈ సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావుని, ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు దుస్సాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా??చదలవాడ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అను గుణంగా గ్రంథాలయ వ్యవస్థను సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానం చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. డిజిటల్ గ్రంథాలయాలు,ఆన్‌లైన్ సేవలు అందుబాటు లోకి రావడం ద్వారా విద్యార్థులు,ఉద్యోగస్తులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రంథాలయాలను కేవలం పుస్తకాల కేంద్రాలుగా కాకుండా జ్ఞాన కేంద్రాలుగా అభివృద్ధి చేయా లని,గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆధునిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. యువతలో చదువు పట్ల ఆసక్తి పెంపొందించేందుకు గ్రంథాలయాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మరియు అధికారులను ఎమ్మెల్యే డా??చదలవాడ అభినందించారు.

## తాలూకా ఏపీ ఎన్‌జిఒ జెఎసి అధ్యక్షులుగా మణిరావు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్(ఏపీ ఎన్జీవో) తాలూకా నూతన జె ఎ సి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గురువువారం పట్టణంలోని ఎన్జీవో భవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి తాలూకా యూనిట్ అధ్యక్షులు పెండెం మణిరావు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ఎన్జీవో జేఏసీ చైర్మన్ వనపర్తి విద్యాసాగర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశంలో తాలూకా ఏపీ ఎన్ జి ఒ జెఏసి ( సంయుక్త కార్యాచరణ కమిటీ) చైర్మన్ గా పెండెం మణి రావు ను , కార్యదర్శిగా పి రమేష్ బాబు ను ఇతర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కమిటీలో ఎన్ . నాగేశ్వరరావు ( కో చైర్మన్ ),కె . శివారెడ్డి( కో చైర్మన్ ),జె వెంకటేశ్వర్లు ( కో చైర్మన్ ), బి కొండలరావు ( వైస్ చైర్మన్ ),జి సునీల్ బాబు ( వైస్ చైర్మన్ ), సిహెచ్. ఆగష్టస్ బాబు ( వైస్ చైర్మన్ ), జె లక్ష్మీనారాయణ ( వైస్ చైర్మన్ ), ఎస్కే కరిముల్లా ( జాయింట్ సెక్రటరీ ), ఎం చంద్రశేఖర్ ( జాయింట్ సెక్రెటరీ ), వై నాగార్జున ( జాయింట్ సెక్రెటరీ ), కే కోటేశ్వరరావు ( జాయింట్ సెక్రెటరీ ), పి అశోక్ కుమార్ ( ఆర్గనైజింగ్ సెక్రటరీ )గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా యూనిట్ ఏపీ ఎన్జీవోస్ కార్యదర్శి ఎస్ . అంబేద్కర్, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు బి ఆర్ కె కుమార్, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు అప్పారావు సత్తెనపల్లి తాలూకా ఆర్గనైజింగ్ సెక్రటరీ. సందేపోగు. శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె ఇబ్రహీం వైస్ ప్రెసిడెంట్ ,టైగర్ నాగేశ్వరరావు, పరిమి రాంబాబు,నటరాజ్, చందు, తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులతో ముచ్చటించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేటర్ న్యూస్:** శాసనసభ సమావేశాల సందర్శనలో భాగంగా అసెంబ్లీకి విచ్చేసిన వినుకొండ నియోజకవర్గం, ఈపూరు మండలం, బొగ్గరశీ గ్రామశీ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులను ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సాదరంగా ఆహ్వానించారు. అసెంబ్లీ ఆవరణలో విద్యార్థులతో కలిసి ఆయన కొంత సమయం గడిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన ముఖాముఖి నిర్వహించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, క్రమశిక్షణతో చదివి సమాజంలో మంచి స్థితికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల సమస్యలపై చర్చలు ఎలా జరుగుతాయనే విషయాలను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు.

## సమాజం అభివృద్ధిలో మీడియాది కీలక పాత్ర

- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లాలో మీడియా అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా గురువారం లాంఛనంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మీడియా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలన్నారు. సమాజానికి దిశ నిర్దేశం చేయగల శక్తి మీడియాకు ఉందన్నారు. గుంటూరు జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా చేయుటకు సహకరించాలని కోరారు. విద్య, ఆరోగ్యం, పర్యావరణం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగించడంలో ముందంజలో ఉండాలన్నారు. సమాజ అభివృద్ధికి మీడియా ఒక శక్తివంతమైన సాధనమని, నిష్పక్షపాతంగా సామాజిక బాధ్యతతో సమాజం సుస్థిరంగా ముందుకు సాగుటకు తోడ్పడాలని పిలుపు నిచ్చారు. నిబంధనల మేరకు అర్హత కలిగిన వారికి అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడం జరిగిందన్నారు. అర్హత కలిగి ఇంకా దరఖాస్తు చేయనివారు ఉంటే ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చుని, వచ్చే జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో పరిశీలించి మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు లోచర్ల రమేష్, డివిజనల్ పౌర సంబంధాల అధికారి, జె శ్యామ్ కుమార్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కుమార్ రాజా, నాగుల్ మీరా, పి.సాయి కుమార్, అరుణ ప్రసాద్, సి. హెచ్. రంగారావు, బి. సువర్ణ బాబు, గిరి తదితరులు పాల్గొన్నారు.

## తెనాలిలో తృప్తి క్యాంటీన్ ప్రారంభం



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక రత్నా టాకీస్ సెంటర్ వద్ద ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేసిన తృప్తి క్యాంటీన్ ను ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గురువారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో మెప్మా ఆధ్వర్యంలో ఈ క్యాంటీన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. మహిళల ఆర్థిక భరోసాకు ప్రభుత్వం తృప్తి క్యాంటీన్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన నాయకులు, మెప్మా సీఎంఎం విజయకుమారి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

# జ్యుడీషియల్ అకాడమీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

## - భద్రతపై సమీక్ష నిర్వహించిన ఎస్పీ



**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్:** తుళ్లూరు మండలం, దొండపాడు శివారులోని పిచ్చుకులపాలెం వద్ద మార్చి 1వ తేదీన నిర్వహించబడనున్న ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడమీ భవన నిర్మాణ శంకుస్థాపన జరగనుంది. ఈ సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్ల గురించి గురువారం గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రత్యక్షంగా పరిశీలించారు. కార్యక్రమం జరిగే ప్రదేశాన్ని, వేదిక, ప్రవేశ మార్గాలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ నియంత్రణ, వీఐపీ భద్రత, బ్యారికేడ్లు ఏర్పాటు చేయవలసిన తీరు గురించి సమగ్రంగా ఆరా తీశారు. శంకుస్థాపన కార్యక్రమం శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు చేయవలసిన పోలీస్ బందోబస్తు ఏర్పాట్ల గురించి చర్చించారు. కార్యక్రమంలో ఎస్పీతో పాటు తుళ్లూరు డిఎస్పీ మురళీకృష్ణ, ఎస్బి డీఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి సీఐలు రాంబాబు, శ్రీహరి, తుళ్లూరు సీఐ శ్రీనివాసరావు, తుళ్లూరు ట్రాఫిక్ సీఐ కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, సీఐ-2, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. రాబోయే శంకుస్థాపన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని పోలీస్ శాఖ తరఫున అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

# సమాజ సేవలో యువత భాగస్వాములు కావాలి

## - పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ శేషగిరిరావు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి యూత్ రెడ్ క్రాస్ శిక్షణ శిబిరం నరసరావుపేట కోటప్పకొండలో రెడ్ క్రాస్ శిక్షణ మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని జిల్లా చైర్మన్ మెదరమెట్ల రామ శేషగిరిరావు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ వై . డి రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం శేషగిరావు మాట్లాడుతూ రెడ్ క్రాస్ అనేది కేవలం ఒక జిల్లాకో, రాష్ట్రానికో పరిమితమైన సంస్థ కాదని, ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన అతిపెద్ద సేవా సంస్థ అని అన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి వచ్చిన యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లకు ఈ శిబిరం ద్వారా నాయకత్వ లక్షణాలు (లీడర్షిప్ క్వాలిటీస్ ), సేవా దృక్పథాన్ని అలవర్చడమే తమ ప్రధాన సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ బ్లడ్ బ్యాంకులతో పోలిస్తే, రెడ్ క్రాస్ ద్వారా అత్యంత నాణ్యమైన, కల్తీ లేని రక్తాన్ని రోగులకు అందిస్తు న్నామని చెప్పారు. వృద్ధాశ్రమాలు, శిశు గృహాల నిర్వహణ, అన్నదానం, ఉచిత వైద్య శిబిరాల ద్వారా రెడ్ క్రాస్ సమాజంలోని ప్రతి వర్గానికి చేరువవుతోందని ఆయన పేర్కొన్నారు. శేషగిరిరావు అన్నారు. ఈ సంస్థలో భాగస్వాము లైన వాలంటీర్లందరూ గర్వంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి రామారావు స్టేట్ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ బీవీస్ కుమార్ పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె ఎం ఎన్ వి శ్రీనివాస గుప్తా, ట్రెజరర్ డాక్టర్ నంద్యాల రాంప్రసాద్ రెడ్డి,సెక్రటరీ డాక్టర్ చంద్రశేఖర్, మేనేజింగ్ కమిటీ మెంబర్ బత్తుల మురళి,, రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.





# ఎంఏఎం ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో

## ఒక రోజు వర్క్‌షాప్ కార్యక్రమం



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం కేసనుపల్లిలోని ఎంఏఎం ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో రెండవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం డిజైన్ థింకింగ్, క్రిటికల్ థింకింగ్ మరియు ఇన్నోవేషన్ అంశాలపై ఒక రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమం డైరెక్టర్ దరువూరి శ్రావ్య ఆధ్వర్యం లో ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గుంటూరులోని ఆర్‌వీఆర్ ఓ జేసీ ఇంజినీరింగ్ కళాశాల నుండి ఇంక్యూబేషన్ అసోసియేట్ డాక్టర్ ముద్దు అల్లపర్తి రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని విద్యార్థులకు డిజైన్ థింకింగ్ విధానాలు, విశ్లేషణాత్మక ఆలోచన (క్రిటికల్ థింకింగ్) మరియు ఆవిష్కరణాత్మక దృక్పథం అభివృద్ధి పై సమగ్ర అవగాహన కల్పించారు. సమస్యలను గుర్తించడం, వాటికి సృజనాత్మక మరియు సాంకేతిక పరిష్కారాలను రూపకల్పన చేయడం గురించి వివరించారు. కళాశాల చైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు మాట్లాడుతూ విద్యార్థులు మరింత ఆవిష్కర ణాత్మక ఆలోచనలను పెంపొందించుకుని స్టార్టప్ దిశగా అడుగులు వేయాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా మహిళలు ఉన్నత స్థానాలలో కొనసాగుతూ సమాజంలో మంచి గుర్తింపు పొందుతున్నారని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాదినేని రామారావు సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి, సాంకేతిక పరిజ్ఞానం మరియు నూతన ఆలోచనల ద్వారా సమర్థ వంతమైన పరిష్కా రాలను అందించేందుకు కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె. రవిశంకర్ సమన్వయం చేయగా, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి రాధిక మరియు నవీన్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన

## గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు గురువారం నాడు ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ నందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి, పిడుగురాళ్ల పల్వరైజింగ్ మిల్లుల వ్యాపారస్తులు పడుతున్న ఇబ్బందుల గురించి యరపతినేని చంద్రబాబు కి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. చంద్రబాబు త్వరలో సంబంధిత అధికారులతో, మంత్రి తో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామని యరపతినేని కి హామీ ఇవ్వడం జరిగింది. 2019 ఏప్రిల్ 9 న చంద్రబాబు చివరి ఎన్నికల ప్రచార సభకు వచ్చినప్పుడు పల్వరైజర్ మిల్లుల సమస్యల గురించి మీ దృష్టికి తీసుకు వచ్చామని, యరపతినేని చెప్పడం జరిగింది. ఆతరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వీరి పట్ల సానుకూలంగా స్పందించలేదు. ఈ ట్రేడ్లో దాదాపు పది వేలమంది ఆధారపడి బతుకుతున్నారు. వీరికి ఇబ్బంది లేకుండా సమస్యను పరిష్కారం చేయవలసిందిగా యరపతినేని శ్రీనివాసరావు చంద్రబాబునాయుడుని కోరడం జరిగింది. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, మంత్రి, అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తామని యరపతినేనికి హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ కూడా రాష్ట్ర అధికారులతో మాట్లాడి, దాంట్లో ఎలాంటి నోటీసులు ఇవ్వవద్దని, ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని ముఖ్యమంత్రి తో మాట్లాడతాను, సమస్య పరిష్కారం అవుతుందని ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ యరపతినేని శ్రీనివాసరావు కి చెప్పడం జరిగింది.

# తాను మరణించి నలుగురి జీవితాల్లో వెలుగులు నింపిన అజయ్ కుమార్

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్ అయిన ఓ వ్యక్తి కుటుంబ సభ్యులు అవయవ దానా నికి ముందుకు రావడంతో బ్రతికున్న నలుగురు జీవితాల్లో వెలుగులు నింపినట్లు అయింది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి . విజయవాడ ప్రసాదంపాడు కి చెందిన నీరుకొండ అజయ్ కుమార్ (48) ఈనెల 23వ తేదీ విజయవాడ గుణదల బస్ స్టాప్ లో బస్సు దిగుతుండగా కిందపడి తలకు తీవ్రమైన గాయమైంది. స్థానికులు వెంటనే స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి బంధువులకు సమాచారం అందించారు. అక్కడ డాక్టర్లు వైద్యం అందించినప్పటికీ అతని ఆరోగ్య పరిస్థితిలో ఎటువంటి మార్పు కనిపించలేదు. ఈనెల 24వ తేదీ మణిపాల్ ఆసుపత్రికి తీసుకువచ్చారు. అజయ్ కుమార్ ఆరోగ్య పరిస్థితిని సమీక్షించిన వైద్యులు తగిన వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం బ్రెయిన్ లో రక్తస్రావరం అయిందని గుర్తించారు. మణిపాల్ వైద్యులు చికిత్స అందించినప్పటికీ అతని ఆరోగ్య పరిస్థితిలో ఎటువంటి మార్పు కనిపించలేదు. ఫిబ్రవరి 25వ తేదీ సాయంత్రం బ్రెయిన్ డెడ్ గా డాక్టర్లు నిర్ధారించారు. సోదరుడు సాంబశివరావు మరియు కుటుంబ సభ్యులు అంగీకారంతో అవయవ దానానికి ముందుకు వచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ జీవన్దాన్ చైర్మన్ కె రాంబాబు, మణిపాల్ హాస్పిటల్ డైరెక్టర్ రామాంజనేయరెడ్డి చూచిన మేరకు అవయవ దానం జరిగింది. కాలేయం మరియు కిడ్నీ మణిపాల్ హాస్పిటల్( అవసరమైన వారికి ప్లాంటేషన్ నిర్వహించారు ) ఒక కిడ్నీ కామినేని హాస్పిటల్ ( విజయవాడ) కార్నియా ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ( విజయవాడ) తరలించారు. అవయవ దానానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులకు మణిపాల్ ఆసుపత్రి డాక్టర్లు,డైరెక్టర్ రామాంజనేయరెడ్డి మరియు యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.



# సచివాలయం వద్ద మహా ధర్నా చేస్తున్న పేధలు

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలు అమలు జరపాలి ఇంటి స్థలం కావాలని వందలాదిగా కదిలిన పేదలు మంత్రినారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు తాడేపల్లి పట్టణంలోని పేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బురగా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆమె మేరకు తమకు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని కోరుతూ మహానాడు, సుందరయ్య నగర్ లకు చెందిన వందలాది మంది పేద లు గురువారం స్థానిక సచివాలయం వద్ద ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ఇంతవరకు ఇళ్ల స్థలాలు ఊసే ఎత్తటం లేదని విమర్శించారు. పెట్టుబడిదారులకు ఎకరం రూ.1 ఇస్తామని చెబుతున్నా ప్రభుత్వం పేదలు నిలువ నీడ ఏర్పరచుకోవటానికి స్థలాలు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. మంగళగిరి నియోజకవర్గంలో తాడేపల్లి పట్టణంలోని సీతానగరంలో శిలాఫలకం సాక్షిగా మంత్రి ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదని చెప్పారు. ఇళ్ల స్థలాలు దక్కింతవరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. లూలా ఇతర సంస్థలకు విలువైన స్థలాలు ధర దత్తం చేస్తున్న ప్రభుత్వం, పేదల గురించి పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు దొంతి రెడ్డి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీకి కట్టుబడి ప్రభుత్వం తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. తమకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఉన్న స్థలాలను రెగ్యులైజేషన్ జెస్సి పట్టాలు ఇవ్వాలని, ఇళ్ల నిర్మాణాలకు రూ5 లక్షలు రుణాలు ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వందలాదిగా తరలివచ్చిన పేదలతో ఆ ప్రాంతమంతా నినాదాలతో మారుమోగిపోయింది. నివేసనస్థలాలు ఇవ్వాలని కోరుతూ వంద లాది మంది పేదల నినాదాల మధ్య సచివాలయం అధికారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రెండు శాఖల కార్యదర్శులు ఎన్ నాగేశ్వర రావు, ఎస్.గిరిజ, బొబ్బిలి రామారావు, ఉషారాణి, రామచంద్రరావు, రామకృష్ణ, విజయ, కొండబాబు, ప్రభాకర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

